VISALAANDRHA, VIJAYAWADA - 4 Phone 376

Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 3 | విజయవాడ • 5-4-1965 సోమవారం | 4 పేజీలు 8 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17.00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2.65	2 90

"హిందీ భాషేతర ప్రజలపై బలవంతాన హిందీ రుద్ధబోము"

మద్రాసులో చాగ్లా పునరుద్ఘాటన

మద్రాసు, ఏప్రిల్ 4

హిందీ భాషేతర ప్రజలపై హిందీని రుద్ధబోమని లోగడ నెహ్రూ ఇచ్చిన హామీకి కేంద్రప్రభుత్వం కట్టుబడి వున్నదని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడిక్కడ పునరుద్ఘాటించారు.

ఒంగోలులో నేషనల్ టుబాకో కార్మికులపై బాష్పవాయుప్రయోగం

శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారిపై అధికారుల దురాగతం

'అమెరికా చర్యలను భారత్ ఖండించాలి'

వియత్నాం సమస్యపై ప్రధానిశాస్త్రికి కమ్యూనిస్టుపార్టీ మెమోరాండం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

వియత్నాంలో అమెరికా దురాక్రమణ చర్యల్ని భారత ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ఖండించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు పార్టీ నేడు ప్రధాని శాస్త్రికి మెమోరాండం అందచేసింది.

వియత్నాంలో అమెరికా వెంటనే యుద్ధాన్ని కట్టిపెట్టాలని, దక్షిణవియత్నాం నుండి అమెరికా సైన్యానుఉపసంహరించాలని అభిప్రాయం భారత ప్రభుత్వం చెప్పాలనీ, విమానాయుధ ప్రయోగాన్ని నిరసించాలనీ, కమ్యూనిస్టుపార్టీ ఆ మెమోరాండంలో డిమాండ్ చేసింది.

దక్షిణ-వియత్నాంనుండి అమెరికా సైన్యాలు పైకి దొలగినప్పుడే వియత్నాంలో శాంతిస్థాపనకు జెనీవా తరహా మహాసభను జరపడం ఉపయోగకరమని కమ్యూనిస్టుపార్టీ స్పష్టంచేసింది.

ఈ మెమోరాండం అందజేసిన ప్రతినిధి వర్గంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు, డాక్టర్ జి. డి. ఎ. అహ్మద్, శ్రీ యమ్ యన్. గోవిందన్‌నాయర్, శ్రీ రమేశ్ ఉంద్ర వున్నారు.

ప్రధానితో పార్టీ ప్రతినిధివర్గం అరగంటకు పైగా చర్చలు జరిపింది.

అలీన రాజ్యాల శాంతి విజ్ఞప్తి

చైనాకు అందజేత

పెకింగ్, ఏప్రిల్ 2

వియత్నామ్ సమస్యను సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలని సూచిస్తూ అలీన రాజ్యాలు జారీచేసిన సంయుక్త ప్రకటనను మనా, గినీ, ఇరాక్, అఫ్ఘనిస్తాన్ దేశాల రాయబారులు నిన్న చైనా విదేశాంగశాఖకు అందజేసినట్లు తెలుస్తున్నది.

అలీన రాజ్యాలు ఇలాటి సంయుక్త ప్రకటన నొక దానిని విడుదలచేసినవన్న వార్తను చైనా పత్రికలు ఇంతవరకు ప్రకటించలేదు.

కంట్రోల్ కమిషన్‌కు ఈ. వియత్నాం ఫిర్యాదు

హానోయ్, ఏప్రిల్ 3

తమ దేశంపై అమెరికా విమానాయుధ నాపామ్ బాంబుల దాడులను విరమింప జేయాలనీ, మొత్తం దేశం నుండి అమెరికా సేనలనూ ఉపసంహరింప జేయాలనీ ఉత్తర వియత్నాం ప్రభుత్వం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు వ్రాసింది.

అమెరికా యుద్ధపోత నౌకల విమానాలను ఉత్తర వియత్నాంపైకి పంపింది. మందుల బాంబులనూ, విషవాయువులనూ కురిపించింది. అని యీ లేఖలో తెలియ జేయబడింది.

దక్షిణ వియత్నాంపై తమ (అమెరికా) ప్రారంభించిన దురాక్రమణ యుద్ధంలో పరాజయం తప్పదనే నిస్పృహతోనే అమెరికా యిలాంటి అమానుష దుర్మార్గాలకు ఒడిగడుతున్నదని ఆ లేఖ వివరించింది.

అలీనరాజ్యాల విజ్ఞప్తి, దక్షిణ వియత్నాం వ్యాఖ్య

సైగాన్, ఏప్రిల్ 3

వియత్నాం సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కారం చేసుకోవాలంటూ 17 అలీన రాజ్యాలు చేసిన విజ్ఞప్తిని వ్యతిరేకించి, దక్షిణ వియత్నాం అధికారులు, కమ్యూనిస్టులు తమ విధ్వంసక దుర్మార్గాలను వివరించితే తప్ప శాంతి సాధ్యంకాదని వ్యాఖ్యానించారు. వియత్నాం కల్లోలానికంతటికీ కమ్యూనిస్టులదే బాధ్యత అనివార్నారు.

ఈ కవ్వింపు చర్యకు శాసనసభ్యుడు శ్రీ బి. వి. ఎల్. నారాయణ నిరసన

ఒంగోలు, ఏప్రిల్ 3

శాంతియుతంగా సమ్మె జరుపుతున్న ఒంగోలు నేషనల్ టుబాకో కార్మికులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినట్లు నే డిక్కడికి వార్త అందింది

నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులు సుమారు పదివేలమంది గుంటూరు, ఒంగోలు, చిలకలూరిపేట మొదలగువోట్లు పది రోజులుగా సమ్మె చేస్తున్నారు.

కంపెనీకి వచ్చిన లాభాలలో నూటికి 26 శాతం బోనస్‌గా ఇవ్వాలనీ, ముఠాకూలీ రేట్లను పెంచాలనీ, కార్మికులకు గ్రాట్యుయిటీ ఇవ్వాలని మొదలగు కోర్కెలను కంపెనీ యజమానులు నిరాకరిస్తున్నందువల్ల కార్మికులు సమ్మెచేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి ఖండన

తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం ఆందోళన చేస్తున్న ఒంగోలు యన్. టి. సి. కార్మికులపై బాష్పవాయు ప్రయోగాన్ని నిరసిస్తూ నేడు శెనివారే సమావేశమైన గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి ఒక తీర్మానం ఆమోదించింది. మొందివై జరిగి అవలంబించుతున్న ఆ కంపెనీ యజమానులపై ఒత్తిడి తెచ్చి, వారి కోర్కెలను ఆమోదింపజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

అధికారుల రెచ్చగొట్టేచర్యలు

డా॥ బి. వి. యల్. నారాయణ ప్రకటన

ఒంగోలు, ఏప్రిల్ 3

ఒంగోలు విమోజకవర్గ శాసన సభ్యులు డా. బి. వి. యల్, నారాయణ యీ క్రింది విధంగా ప్రకటన చేస్తున్నారు.

"తమ కోర్కెల సాధనకై శాంతియుతంగా ప్రదర్శనలు జరుపుకుంటున్న ఒంగోలు నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులను రెచ్చగొడుతూ అధికారులు చేసిన బాష్పవాయు ప్రయోగానికి నిరసనను తెలియజేస్తున్నాను. ఇరుగు పొరుగు ప్రజలను అనవసరంగా కష్టాలకు గురిచేస్తూ అధికారులు అవలంబిస్తున్న విధానం దురాగత దర్శనే కాగలవు స్థానిక అధికారులు చేస్తున్న యీ రెచ్చగొట్టే దర్శల వివయంలో ఉన్న అధికారులు జోక్యంకలిగించుకొని తగిన దర్శలను తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను."

50 లక్షలు గుప్తధనం వెల్లడి

బెంగుళూరు, ఏప్రిల్ 3

1965 వ సంవత్సరపు అదికమిట్లు 68 వ క్లాజులో పొందుపరచబడిన గుప్త ధనాన్నిగూర్చి బహిరంగంగా వెల్లడించే పథకంక్రింద మైసూరు రాష్ట్రంలో ఇంతవరకు సుమారు 50 లక్షల మేరకు గుప్త ఆదాయాలు వెల్లడి చేయబడినట్లు ఇద్దుట అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

దానికితోడు, అనేకమంది మధ్య ఆదాయవరాలకు లెందినవారు కూడా తమ గుప్త ఆదాయాలను వెల్లడిస్తున్నారు వారు వస్తువులతోపాటు ఆదాయాన్ని దాచినందుకు పెనాల్టీ కూడా చెల్లించాల్సి వుంటుంది.

పాక్‌లో ప్రతిపక్షాలచే ఎన్నికల బహిష్కరణ

కరాచీ, ఏప్రిల్ 3

వచ్చేవు పాకిస్తాన్‌లో, మే 16 న జరుగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికలను బహిష్కరించుటకు నిన్న అక్కడ సమావేశమైన సమైక్య ప్రతిపక్షం నిర్ణయించింది.

దేశంలోని రాజకీయ పరిస్థితిని పూర్తిగా గమనంలోకి తీసుకొని ఈ నిర్ణయం చేయడం జరిగింది అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు

ఆ తీర్మానంలో యింకా ఇలా వుంది :

"ప్రస్తుత వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితులలో, వచ్చేవు పాకిస్తాన్‌లో రాబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో వుంచుకున్నప్పుడు సమైక్య ప్రతిపక్షం ఎంతగానో ఉపయోగపడుతుంది."

గత జనవరి 2 న అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జరిగిన అత్యాచారాలపై సమైక్య ప్రతిపక్షం ఒక సమగ్ర శ్వేతపత్రాన్ని రూపొందించింది. ఆశ్చర్య పత్రాన్ని ప్రకటించినందుకు గాను ప్రభుత్వ అధికారులు అనేకమంది ప్రతిపక్ష నాయకులపై విచారణ జరిపేలాగున ఒక ప్రతిపాదన అన్నారు

విమాన చోదకుల సమ్మెవల్ల అమెరికా విమానాలు కొన్ని నేడు బయలుదేరలేదు.

శాసనసభ ఉపఎన్నిక :

కమ్యూనిస్టు అభ్యర్థిగా గొరికపూడి జోసెఫ్

తెనాలి, ఏప్రిల్ 4

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి వేమూరు నియోజకవర్గంనుండి జరుగనున్న శాసనసభ ఉపఎన్నికలో శ్రీ గొరికపూడి జోసెఫ్‌గారిని పార్టీ అభ్యర్థిగా నిర్ణయించింది.

సమావేశం నిన్న, నేడు శ్రీ వి. బసవయ్యగారి అధ్యక్షతన జరిగింది.

వివిధ తాలూకాలనుండి వచ్చిన కార్యకర్తలు, సమితి సభ్యులు పార్టీవుండు వసూళ్ళ కార్యక్రమంగురించి తెలియజేశారు.

ఎన్నికల నిధికి వివిధ ప్రాంతాలనుండి రు. 2,500 ల మొత్తాన్ని సేకరించడానికి కార్యకర్తలు దాదాపు తీసుకున్నారు.

ఉపఎన్నికల ప్రచార కార్యక్రమం గురించి కూడా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

విజ్ఞప్తి

ఈ ఉపఎన్నిక రాజకీయ ప్రాముఖ్యత దృష్ట్యా రాష్ట్రంలోని వివిధ స్థానాల్లోని పార్టీ కమిటీలు ఉదారంగా ఎన్నికల నిధికి తోడ్పడవలసి కోరుతూ సమితి ఒక విజ్ఞప్తిని ప్రకటించింది. పార్టీ యూనిట్లు ఉద్యమ శ్రేయోభిలాషులు తమ విరాళాలను యీ క్రింది అడ్రెస్‌కు పంపవలసిందిగా కోరబడింది.

శ్రీ లోకం వెంకటేశ్వరరావు
ఉపసంహితి, పోస్టుబాక్స్, తెనాలి.

సంతాపం

సమావేశం ప్రారంభంలో సమితి, ప్రముఖ అభ్యుదయ రచయిత కాలుమంచి వెంకటేశ్వరరావుగారి ఆకాలమరణానికి తన సంతాపాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసింది.

ఈ నెల 18 న అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు

అఖిలభారత శాంతి సంఘం పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

వియత్నామ్‌లో అమెరికా జరుపుతూన్న హింసకాండకు నిరసనగా ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంవద్దా, అమెరికాకు సంబంధించిన తదితర ఆఫీసులవద్ద దేశ వ్యాపితంగా యీ నెల 18 న నిరసన ప్రదర్శనలు, ఇతరత్రా బహిరంగ సభలు జరుపవలసిందిగా, బుధవారం న్యూఢిల్లీలో వియత్నాంలో శాంతి స్థాపనకు జరిగిన జాతీయ సదస్సులో నిర్ణయించ బడినది.

"జెనీవా ఒడంబడిక ప్రాతిపదికగా వియత్నాంలో దురాక్రమణ యుద్ధానికి స్వస్తి చెప్పవలసిందిగా కోరుతూ" అలీన దేశాలు చేసిన విజ్ఞప్తిని బలపరుతూ, శ్రీ దినాన్ తమన్‌లాల్, ఎం. పి. చే ప్రారంభి మబడిన పై తదస్సులో ఒక ప్రకటన రూపొందించబడింది.

"వియత్నాం అంతరంగిక వ్యవహారాల్లో విదేశాల జోక్యం లేకుండా, వియత్నాం ప్రజలకు తమ స్వాతంత్ర్యాన్ని, సర్వం సహాధికారాన్ని, అమలుజరుపుకోవాలనీ అందుకుగాను జెనీవా మహాసభవంటి మరియొక సభ జరపవలసి యుందనీ కోరుతూ వచ్చిన ఒక ప్రతిపాదనను బలపరచింది.

సదస్సులో సుమారు 18 సంఘాల తరపున ప్రతినిధులు పాలొన్నారు. వారిలో శ్రీ జనరల్ యన్ యన్ షోజే, భారతదేశంలో బెల్జియం రస్సెల్ శాంతి సంఘం తరపున శ్రీమతి సుంద్రా, శ్రీమతి అరుణా నవాలీ ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, శ్రీ కె. డి. మాలవ్యా వ్రభృతులు వున్నారు.

"వియత్నాం భూభాగంలో అమెరికా ప్రయోగించుతున్న విషవాయువు, తదితర పాశవిక పద్ధతులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా నిరసన ప్రకటించబడినప్పటికీ కూడ, అమెరికా ప్రభుత్వం వాటిని పట్టించుకోక పోవడం వల్ల ఉపన్యాసకులు తమ ఆందోళనను వ్యక్తపరచారు.

భారత ప్రజల అభిప్రాయాన్ని, అమెరికా ప్రభుత్వానికి తెలియచేయవలసిందిగా, ఉపన్యాసకులందరూ, తమ ఉపన్యాసాలలో భారత ప్రభుత్వాన్ని కోరారు.

జెనీవా ఒప్పందంమీద అమెరికా ప్రభుత్వం సంతకంచేయ నిరాకరించుటకు కారణం ఆ ఒప్పందాన్ని ఆ ప్రభుత్వం భంగపరచుటయేనని శ్రీ దినాన్ తమన్‌లాల్ అన్నారు.

వియత్నాంలో అమెరికా జోక్యం, కొత్త మలుపుగుర్రోవున్న వలసవిధానం అన్నాడు శ్రీ తమన్‌లాల్,

వియత్నాంలో యుద్ధాన్ని విస్తరింప చేయడం, ప్రపంచ యుద్ధానికి నాంది పాతకం వలకరమేనని బెల్జియం రస్సెల్ ప్రకటన నుంచి శ్రీ తమన్‌లాల్ ఉదహరించారు. అయన రస్సెల్ ప్రకటనను పదస్సులో చదివి వినిపించారు.

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న ప్రమాదకర విధానాలను, వివిధ ప్రజల స్వాతంత్ర్య పోరాటాలకు అండగా నిలబడటమే తమ సంప్రదాయంగా ఎంచుకొనే భారతప్రజలు నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాలని శ్రీమతి అరుణాసఫాలీ అన్నారు.

ఒకప్పుడు ఆసేవూరితులైన దేశభక్తులు నేడు వియత్నాంలో జరుగుతున్న సంఘటనలపై అమెరికా ప్రభుత్వ దర్శలను బండిండడంలో తటపటాయింపుడు చూసడం ఎంతో ఆశ్చర్య

(మిగతా 4 వ పేజీలో)

సమ్మెదారులను బలపరచండి

నేషనల్ టుబాకో కంపెనీ కార్మికుల సమ్మె సందర్భంగా ఎ.పి.టి.యు.సి., ఐ.ఎన్.టి.యు.సి. నాయకుల సంయుక్త ప్రకటన

గుంటూరు, ఏప్రిల్ 1

తమ న్యాయమైన కోర్కెలసాధనకై గత 10 రోజులుగా సమ్మె సాగిస్తున్న నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులను బలపరచవలసిందిగా ప్రజలకు, కార్మికులకు విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కె యం లింగం, ఆంధ్రప్రదేశ్ ఐ ఎన్. టి. యు సి. కార్యదర్శి శ్రీ జి వి. ఆంజనేయశర్మగార్లు నేడు సంయుక్తంగా ప్రకటన కావించారు

ఎ. పి. టి. యు. సి. నాయకులైన శ్రీ కె యం. లింగం, ఐ. యన్. టి యు సి నాయకులు శ్రీ ఆంజనేయశర్మ తమసంయుక్త ప్రకటనలో ఈవిధంగా పేర్కొన్నారు.

"గుంటూరులోని నేషనల్ టుబాకో కంపెనీలోనూ గుంటూరుజిల్లాలోని ఈ పొగాకు కంపెనీకిగల అన్ని బ్రాంచీలలోనూ దాదాపు 10 వేల మంది కార్మికులు గత 10 రోజులుగా సమ్మె చేస్తున్నారు

1964 లో కంపెనీకి వచ్చిన లాభాలపై నూటికి ఇరవై అయిదుశాతం బోనస్ ఇవ్వాలని, ముఠాకూలీల గూడిరేటును హెచ్చించాలని, హెల్త్‌ఫీసులో పనిచేసేవారికి, బ్రాంచీలలో పనిచేసేవారికి సమానమైన వేతనాలను ఇవ్వాలని, కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వాలనీ కార్మికులు డిమాండు చేస్తున్నారు

కార్మికుల కోర్కెలు సమంజసమైనవనీ న్యాయమైనవనీ, కాని నేషనల్ టుబాకో కంపెనీ మేనేజిమెంటు కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించక సమస్యా పరిష్కారానికి అన్నివిధాల అడ్డంకులను, అనాంతరాలను కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారు.

ఈసందర్భంగా సమస్యా పరిష్కారానికి ఏప్రిల్ 3 న కార్మికుల ప్రతినిధులు, మేనేజిమెంటు ప్రతినిధులతో హైదరాబాదులో జరిగిన కమిషనర్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు మేమెంతో హర్షిస్తున్నాం.

కోర్కెలు సాధించబడే వరకు, శాంతియుతంగా సమ్మెను కొనసాగించ వలసిందిగా నేషనల్‌టుబాకో కార్మికులకువిజ్ఞప్తి చేస్తున్నాం

న్యాయమైన కోర్కెల సాధనకై శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న నేషనల్ టుబాకో కార్మికులకు కోటి కార్మికులు ప్రజలు అన్ని రకాల సహాయ సహకారాలను అందజేయాలని అభ్యర్థిస్తున్నాం"

గుంటూరు జిల్లాలోని నేషనల్ టుబాకో కంపెనీకు చెందిన అన్ని బ్రాంచీలలోనూ గత కొంచెం రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో గుంటూరు మ గళగిరి లేమల్లె, ఒంగోలు, అడుసుమల్లి, చిలకలూరిపేటలలోని ఈ కంపెనీకి చెందిన కార్మికులు పాలొంటున్నారు.

గని కార్మికుల బోనస్ వివాదం ట్రిబ్యునల్‌కు నివేదన

అలబామామీద ఆర్థిక ఆంక్షలు

వెన్నెస్సీ, ఏప్రిల్ 4

అలబామాపై ఆర్థిక ఆంక్షల ప్రభుత్వం రెండంచుల వాడిగల కత్తివంటిదనీ, దానిని చాల జాగ్రత్తగా వుపయోగించాలనీ రంగు జాతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ రాయ్ విల్కిన్స్ అన్నారు.

పౌర హక్కులంశపై నీగ్రోలు జరుపుతున్న ఆందోళనను సమర్థిస్తూ అలబామా రాష్ట్రంమీద పాక్షికంగా ఆర్థిక నిర్బంధాలు ప్రయోగిస్తుందని పౌరహక్కుల సంఘం తరపున మార్టిన్ లూథర్ కింగ్ శుక్రవారం ప్రకటించారు.

సింగరేణి కార్మికుల ఆందోళనకు ఘన విజయం

కొత్తగూడెం, ఏప్రిల్ 4

సింగరేణి గని కార్మికుల లాభాల వాటా బోనస్ వివాదాన్ని భారత ప్రభుత్వం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించింది బొగ్గుగనుల పరిశ్రమలో బోనస్ వివాదం, ట్రిబ్యునల్‌కు నివేదించబడటం యిదే ప్రథమం. సింగరేణి గనుల్లో పనిచేస్తున్న 32 వేలమంది కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన జరిపిన నిరంతర ఆందోళన కిది గొప్ప విజయం

ఈ సమస్యపై వారు గత రెండు మాసాలుగా సమ్మె ట్యాలెట్ నిర్వహించిన విషయం పాఠకు లెరిగినదే.

ప్రభుత్వ తాత్సారం

1961 సంవత్సరం కంపెనీకి వచ్చిన రు 58 లక్షల, 47 వేల లాభంలో కార్మికులందరికీ ఒక మాసం వేతనం (కరువుభత్యంతో కలిపి) తోసమానమైనమొత్తంబోనస్ మంజూరు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండు చేసింది లాభాలపై బోనస్ యిచ్చే సంప్రదాయం బొగ్గుగనుల్లో లేదంటూ, కంపెనీ కార్మికుల కోర్కెను తిరస్కరించింది.

ఈ వివాదం 1961 లో కన్సిలియేషన్ అసిస్టెంట్‌కు నివేదించబడింది. 1963 లో సంప్రతింపులు విఫలమైనవి. అప్పటినుండి యీ విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలోవుంది. బోనస్ కమిషన్ సిఫారసులు వెలువడగానే యీ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పింది, అయినా రెండు సంవత్సరాలుగా యీ వివాదం అపరిష్కృతంగానే వుండిపోయింది. చివరకేమో బోనస్ చట్టం విషయం అలోయిబో తేతేవరకు వేచి వుండవలసిందంటూ యూనియన్‌కు సలహా యివ్వ నారంభించింది. కార్మికుల్లో యీ సమస్యపై అసంతృప్తి క్రమైంది. చివరకు మార్గాంతరం లేక యూనియన్ సమ్మె ట్యాలెట్ ప్రారంభించింది. వేలాది కార్మికులు సమ్మెకు తమ సంసిద్ధతను వ్యక్తంచేశారు.

కార్మికుల ఐక్యఆందోళన దిగివచ్చి వివాదాన్ని ప్రభుత్వం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించింది. బొగ్గుగనుల పరిశ్రమలో లాభాల్లో వాటాగా యిచ్చే బోనస్ సమస్య ట్రిబ్యునల్‌కు నివేదించబడటం యిదే తొలిసారి. (వి. వి.)

ఉత్తర వియత్నాంపైకి దాడికి వెళ్లిన అమెరికా విమానాలకు ప్రతిఘటన

హానోయ్ వైపునుంచి రష్యన్ మిగ్‌లు ఎదురుతగిలినట్లు వార్త

12 అమెరికా విమానాల కూల్చివేత

సైగాన్, ఏప్రిల్ 3

ఉత్తర వియత్నాంపై బాంబులు వేయడానికి వెళ్ళిన అమెరికన్ సామ్రాజ్యవాదుల విమానాలను ప్రతిఘటించడానికి నేడు రష్యన్ మిగ్ విమానాలు ఎదురు తగిలినట్లు సైగాన్‌లో విశ్వసనీయంగా తెలిసింది

అమెరికన్ విమానాలకు ఉత్తర వియత్నాంలో ఈ విమానాలు ఎక్కడ ఎదురు తగిలింది వివరాలు తెలియలేదు అమెరికా విమానాలు ఈరోజు బాంబులు ఎక్కడవేసింది కూడా ఇంతవరకు చెప్పలేదు.

అమెరికా విమానాలు బాంబులు వేయడానికి పోతే భూమిపైనుంది ఇంతవరకు విమాన విధ్వంసక పరికరాలుప్రయోగించడం, కాల్పులు జరపడం మినహా, ఈ విధంగా ఎదురు దెబ్బ తీయడానికి విమానాలు రావటం జరగలేదు దీనితో అమెరికన్ సైనికవర్గాలలో సంతలనం బయలుదేరినట్లు కన్పిస్తోంది.

12 విమానాలు ధ్వంసం

ఈ దాడి సందర్భంలో 12 అమెరికన్ విమానాలను ఉత్తర వియత్నాం కూల్చివేసినట్లు పెకింగ్ రేడియో తెలిపింది కూలిపోయిన విమానాలుకూలిపోగా అనేకఅమెరికావిమానాలు మళ్లీ ఎగరడానికి వనికి రాకుండా పోయాయని తెలిపింది.

దాడి ప్రారంభమయిన మొదటి కొద్ది నిముషాలలోనే మూడు అమెరికన్ విమానాలు కూల్చి వేయబడినాయని పేర్కొన్నది. మిగతా విమానాలురెండవ దెబ్బతో ధ్వంసమయినాయి.

ఉత్తర వియత్నాంలోని కాట్ హానా రాష్ట్రంలోపలుతావులమీద బాంబులువేయడానికి అమెరికా విమానాలు బయలుదేరి వచ్చాయని పెకింగ్ రేడియో తెలిపింది.

అమెరికా విమానాలు హానోయికి దక్షిణంగా 50 మైళ్ళ దూరంలోవున్న పెద్ద తాలీమ రహదారిపైన, రైలుమార్గంపైనా మరికొన్ని వంతెనలపైనా బాంబులు వేశాయి అమెరికా విమానాలు హానోయికి యింత చేరువగావచ్చి దాడిచేయడం యిదే మొదలు

అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన ఒక విమానవాహకనౌకపై నుండి బయలుదేరిన విమానాలు నేడు రెండుసార్లు ఉత్తర వియత్నాంపై దాడులుచేశాయి హానోయికి దక్షిణంగా 65 మైళ్ళ దూరంలో డోలెన్ నదీ సంగమంలో ఒక వంతెన పూర్తిగా ధ్వంసమైంది హామోగ్ అనేచోట మరో వంతెనమీద కూడా అనేకసార్లు దాడులు జరిగాయి

స్పైగాన్‌లో గంధగోళం

ఇది యిలా వుండగా నిన్న సైగాన్‌లోకి గెరిల్లాలు మందు పాతరలు అమర్చుకొన్న ఒక కారుతో వచ్చారని పుకార్లు వ్యాపించాయి పోలీసులు అమెరికా సమాచారశాఖ కార్యాలయంచుట్టూ పెద్ద అర్భాటంగా బందోబస్తు చేశారు రోడ్లపైన రాకపోకలను ఆపివేశారు.

కొరియన్ సైనిక కేంద్రంపై దాడి

సైగాన్‌కు నైఋతి దిశలో 12 మైళ్ళ దూరానఉన్న దక్షిణకొరియాసైనిక కేంద్రంపై వియత్నాం గెరిల్లాలు దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది కొరియన్ సైనికులు గాయపడ్డారు, రెండు సైనిక శకటాలు ధ్వంసమైనవి.

ఇప్పటివరకు దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి సహాయంకోసం రెండువేల దక్షిణ కొరియన్ సైనికులు యిక్కడకు వచ్చారు.

అమెరికా నౌకలకు రష్యా ఓడలు అడ్డంకులు కలిగిస్తున్నాయట

అంతర్జాతీయ జలాలలో తిరిగే తమ నౌకలకు సోవియట్ నౌకలు నక్కనుండి వరుసకు పోతూ ఇబ్బందులు కలిగిస్తున్నాయని, అటు వంటప్పుడు వరసగా ఢీకొని ప్రమాదం జరిగితే అందుకు పూర్తిబాధ్యత రష్యాదేనని ఆరోపిస్తూ రష్యాకు అమెరికా నేడొక నిరసన పత్రం పంపింది.

ఉత్తర వియత్నాంకు వెళ్ళే రష్యానౌకలకు అమెరికా ఓడలువచ్చి అడ్డుతగలటం, రష్యా నౌకలపైగా అమెరికా యుద్ధ విమానాలు చాలకింద్రుగా ఎగరడం వంటివర్యలద్వారా, తమ నావికులుఇబ్బందులు కలిగిస్తున్నవని రష్యా

(మిగత 8 వ పేజీలో)

ప్రధాని యింటిముందు 5 వేలమంది రక్షణశాఖ ఉద్యోగుల ప్రదర్శన

రిక్రూటింగుమెంటు ప్రతిపాదనకు నిరసనగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

అయుధోత్పత్తి పరిశ్రమలో పనిచేసే సివిల్ ఉద్యోగులను రిక్రూటింగ్ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు నిరసనగా నేడు రక్షణశాఖ లోని 5 వేల మంది సివిల్ ఉద్యోగులు ప్రధాన మంత్రి నివాస గృహం ముందు బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు

తమదిమాండ్లను తెలిపే బ్యానర్లు,అట్టలతో ప్రదర్శకులు కంటోన్‌మెంట్ దగ్గరనుండి నినాదాలతో ప్రధాని యింటికి బయలు దేరారు.

రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన ఈ ప్రదర్శనకు పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ, పెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులూ నాయకత్వంవహించారు

ప్రదర్శకుల తరపున శ్రీ బెనర్జీ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ప్రధానిని కలుసుకొని మెమోరాండం అందజేశారు.

సివిల్ ఉద్యోగుల రిక్రూటింగుమెంటు ప్రతిపాదనకు నిరసనగా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. యమ్. బెనర్జీ పార్లమెంటు భవనంలోనే ఏప్రిల్ 23 వరకు నిరవధిక జరుపుతారని ఆ మెమోరాండంలో తెలిపారు. బెనర్జీతోపాటు 7 గురు కార్యవర్గసభ్యులుకూడా పార్లమెంటు వెలువల నిరాహారదీక్ష జరుపుతారు.

ఏప్రిల్ 24 న 15 కేంద్రాలలో 5 వేల మంది పనివారు ఒక రోజు నిరాహారదీక్ష జరుపుతారు.

సాలూరు బస్సు కార్మికుల విజయం

సాలూరు, ఏప్రిల్ 1

శ్రీ కాకుళం జిల్లా సాలూరు జగన్నాథ బస్సు సర్వీసు యజమాని శాసన సభ్యులు శ్రీ యర్. ఎస్ సన్యాసిరాజుగారు అర్హులు కార్మికులను జనవరిలో పనిమంది తొలగించారు, తమ తగవును సాలూరు మోటారు వర్కర్స్ యూనియన్‌వారు అసిస్టెంటులేబరు కమిషనరుకు నివేదించారు.

26-3-65 వ తేదీన అర్హులు కార్మికులంతరు 1275 ల పరిహారము యిస్తూ ఈ తగవు మధ్యవర్తుల ద్వారా యూనియన్ - మేనేజిమెంటు వారు మా ఒడంబడిక చేసుకున్నారు.

కాడేపల్లిగూడెం, ఏప్రిల్ 3

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్నదనే ఆరోపణపై స్థానిక రైల్వే మేజిస్ట్రేటు ఒక విందు చూరాలికి మూడు వారాల శిక్ష విధించాడు

అమెను పట్టుకొనుకు తీసుకవెళ్లిన గంటలోనే అతడు శిక్షను ప్రకటించింది.

విశాలాంధ్ర

ఆంధ్రఒరిస్సాసరిహద్దువివాదం

ఒరిస్సా రాష్ట్రి మేర్పడి ఒక తరం గడచిపోయింది రాష్ట్రి పునర్వ్యవస్థీకరణ సమయంలో వర్తాకిమిదిని ఆంధ్రలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడం వల్ల ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులు మారలేదు ఇటువంటి సందర్భంలో ఆంధ్ర - ఒరిస్సాల సరిహద్దున 21 గ్రామాల విషయమై ఉభయ రాష్ట్రాలకూ వివాదమేర్పడడం విడ్డూరంగా కనిపించక మానదు

ఈ సరిహద్దు తగాదాపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల శాసనసభలో చేసిన ప్రకటనను అందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠీ ఒరిస్సా శాసనసభలో ఇచ్చిన సమాధానాన్ని చూస్తే, ఆంధ్ర ఒరిస్సాలు ఒకే దేశంలోని పొరుగురాష్ట్రాలని వీరు భావిస్తున్నారా లేక రెండు స్వతంత్ర రాజ్యాలనే భావంతో వ్యవహరిస్తున్నారా అని అనుమానం కలుగుతున్నది.

ఎందుకంటే, ఫలానా సరిహద్దు గ్రామాలు మాకు చెందవలసినవని చెప్పుతూ బలప్రయోగంతో శిస్తు వసూలుచేయటం మొదలగు దౌర్జన్యాలకు పాకిస్తాన్ ప్రభుత్వం ఒడిగట్టడం చూచామే కాని, ఒక రాష్ట్రి ప్రభుత్వమే పొరుగు రాష్ట్రంలో ఇలాంటి చర్యలకు పూనుకొనడం ఇంతవరకు కనీ వినీ ఎరుగం.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటనను బట్టి ఒరిస్సా ప్రభుత్వం ఈ వివాదాన్ని 1955 లో లేవనెత్తింది అప్పుడు కోటియా అనే గ్రామం మాత్రమే తమదని చెప్పిందట 1957 వ సంవత్సరం వచ్చేసరికి కోటియాపరిసరాలలోగల మరితొమ్మిది గ్రామాలు తమవేనన్నదట. ఇప్పుడు మొత్తం 21 గ్రామాలు తమకు చెందవలసి వున్నవని ఒరిస్సా పట్టుబడుతున్నది.

ఇక్కడ కలుగుతున్న కొన్ని సందేహాలకు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రకటనలలోనూ సమాధానం లభించడం లేదు.

ఈ గ్రామాలను శ్రీకాకుళంజిల్లా పాలూరు తాలూకాలో చేర్చినట్లు 1929 లోనే అధికార ప్రకటన వెలువడింది కదా ?

ఒరిస్సా రాష్ట్రి మేర్పడిన తరువాత 29 సంవత్సరాలపాటు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంతో లేని వివాదం ఆంధ్ర రాష్ట్రి మేర్పడిన తరువాత 1955 లో హఠాత్తుగా ఎందుకు ఉత్పన్నమయింది ?

ఉత్పన్నమయిన వెంటనే ఉభయ రాష్ట్రి ప్రతినిధులు సమావేశమై సమరసంగా దాన్ని ఎందుకు పరిష్కరించుకోలేదు ?

ఒరిస్సా అధికారులు ఆంధ్రలోని కొన్ని గ్రామాలకువెళ్ళి అమాయకులైన రైతులపైబడి బలప్రయోగంతో శిస్తులు వసూలుచేయడం, ఈ దౌర్జన్యాన్ని ఎదుర్కోవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వం తన అధికారులకు ఆదేశాలివ్వటం ఈ గ్రామాలలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకై ఆంధ్ర ప్రభుత్వాధికారులు వెడితే దాన్ని ఒరిస్సా ప్రభుత్వం 'పోలీస్‌మార్చ్'గా చిత్రించడం — ఇంతతీవ్రస్థాయికి సమస్యను ఎందుకు పోనిచ్చారు ?

ఇలాంటి సంఘటనలు రాష్ట్రీయగౌరవాలను దెచ్చగొట్టి దేశసమైక్యతకు భంగం కలిగిస్తాయనే విషయం ఉభయ రాష్ట్రి ప్రభుత్వాధినేతలకుతోచలేదా'

పోతే ఒక్కవిషయంలో మాత్రం సందేహంలేదు, అదేమిటంటే ఆంధ్ర ప్రభుత్వం ఈ విషయంలోకూడ తన అసమర్థతను అలసత్వాన్నీ నిరూపించుకోగా, దీనిని ఒరిస్సా ప్రభుత్వం రాష్ట్రీయ దురభిమానంతో బాగా వినియోగించుకొంటున్నది.

పాపిచెంట జమీందారికి చెందిన గంజాయిభద్ర అనే గ్రామాన్ని ఎస్టేటు రద్దు చట్టం క్రింద 1955 జూన్‌లో ఆంధ్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది అయితే. "సరియైన వార్తా సౌకర్యాలు లేనందువల్ల పాలూరు తాలూకా స్థానికాధికారులు తగు శ్రద్ధ చూపకపోవడంవల్ల ఒరిస్సా ప్రభుత్వం ఒక చిన్న చెరువునూ, పాఠశాలను ఒక రోడ్డును ఈ గ్రామంలో నిర్మించిం"దని ఆంధ్ర ముఖ్యమంత్రి అంటున్నారు.

ఇంత కార్యక్రమం ఒక్క రాత్రిలో జరిగిపోయేదికాదు ఇందుకు కనీసం కొన్ని నెలలైనా పడుతుంది. అంటే నెలల తరబడి ఈ ప్రాంతంలో మన ప్రభుత్వ యంత్రాంగమే పనిచేయలేదని స్పష్టమవుతున్నది. ప్రభుత్వ అసమర్థతకు అలసత్వానికి ఇది పరాకాష్ఠ.

పోతే భూమి శిస్తు వసూళ్ళద్వారా ఈ గ్రామాలపై తమ హక్కు నిరూపించుకోవాలని ఒరిస్సా చేస్తున్న ప్రయత్నాలు రాష్ట్రీయ సంకుచిత దృష్టికి ప్రతీకగా చెప్పవచ్చు

ఆవులు పొట్టూడుకొంటే లేగలు కాళ్లు విరిగినట్లు, ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరంతకువారు శిస్తులు వసూలు చేయడంవల్ల, ఎవరి వసూలు వారు అమలు జరపడానికి ప్రయత్నించడంవల్ల నష్టపోయేది సరిహద్దు ప్రాంత ప్రజలు.

కొబట్టి ఈ వివాదం ఒక్క క్షణం కూడా కొనసాగరాదు. ఏప్రిల్ 14 వ తేదిన సమావేశం కానున్న ఉభయ రాష్ట్రి ముఖ్య మంత్రులు సమస్యను సమరసంగా పరిష్కరించుకోవాలని కోరుతున్నాము.

తూర్పు జర్మనీ భారతదేశాలమధ్య వాణిజ్యాభివృద్ధి

తిరువనంతపురం ఏప్రిల్ 3

తూర్పుజర్మనీ - భారత దేశాల మధ్య వాణిజ్యం 1954 లో ప్రారంభమయి క్రమంగా అభివృద్ధి అవుతున్నది. 1954 లో రూ॥ 2.3 కోట్లుమున్న ఈ వాణిజ్యం 1955 లో 30 కోట్లకు పెరుగుతుందని అనిస్తున్నామని మద్రాసులోని తూర్పు జర్మనీ ప్రాంతీయ వాణిజ్య ప్రతినిధి పత్రికలవారితో అన్నారు.

యంత్రాలు, ఫోటోగ్రాఫిక్ పరికరాలు, రసాయనపదార్థాలు, ఫార్మాసిటికలు, వగైరా వాటిని తూర్పుజర్మనీ భారతదేశానికి ఎగుమతి చేస్తే కాఫీ, తేయాకు, జనపనార, కొబ్బరినార వస్తువులు దిగుమతి చేసుకొంటున్నదని ఆయన చెప్పారు.

భారతదేశంలో ఇంతవరకు తాము ఏ పరిశ్రమనూ నెలకొల్పలేదనీ, కేరళలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి అవసరమయిన పథకానికి తూర్పుజర్మనీ, భారత దేశాలమధ్య సహకారం విషయమై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

మద్రాసులో ట్రాక్టర్ల ఉత్పత్తి కర్మాగారం నిర్మాణం గురించికూడా సంప్రదింపులు జరుగుతున్నవని అన్నారు.

తమదేశంలో భారతదేశం తరపున వాణిజ్య ప్రతినిధిలేడనీ, ఉభయ దేశాల మధ్య వాణిజ్యం పెరగాలంటే భారత వాణిజ్య ప్రతినిధులు తూర్పు జర్మనీలోకూడా వుండటం అవసరమనీ, అలా లేకపోవటం విచారకరమనీ అన్నారు.

సింగ్‌భూంజిల్లాలో రాగి తవ్వకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

బీహార్ రాష్ట్రంలో సింగ్‌భమ్ జిల్లాలో వున్న రాగి గ్రేడ్ కాంపిక్ యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చునని అనుకొంటున్నారు, ఈ విషయాన్ని పరిశీలించిన మీదట 31000 టన్నుల రాగి" పాలీశ ఉత్పత్తి చేయవచ్చునని విపాన్సు చేయబడింది.

మే నెలలో పలు రైతు మహా సభలు

జరపాలని రాష్ట్రీ రైతు సంఘ కార్యవర్గం నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గం మార్చి 30 వ తేదీన పార్లమెంటు సభ్యులు శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతన ఇక్కడ సమావేశమయింది శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, ఆరుట్ల రామచంద్రారెడ్డి కె. రామచంద్రారెడ్డి వెల్లంకి విశ్వేశ్వరరావు డి కోటారామయ్య చండ్ర రామలింగయ్య వావిలాల వెంకటపతి కె గోపాలరావు ఎ గురవారెడ్డి ప్రభృతులు సమావేశానికి వచ్చారు

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై.వి. కృష్ణారావు సభ్యత్వంచేర్పించుకార్యక్రమం సంతృప్తికరంగా జరగడంలేదని అన్నారు. రైతాంగానికి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలనూ ప్రజల కోరికలనూ వివరంగా చర్చించి ఒక పత్రంగా రూపొందించి దానిని ప్రాంతవారీగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరపాలని సూచించారు. కార్యవర్గం దానిని ఆమోదించింది.

మే 10 లోపున జిల్లా రైతుమహాసభలను మే 15-20 మధ్యలో రాష్ట్ర మహాసభను జరపాలని కార్యవర్గం నిశ్చయించింది.

తరువాత పుష్కూరు ఫ్యాక్టరీ ప్రాంతంలో అదనపు చెరకు సమస్యను, దల్లవల్లి సుగర్స్ వారి అన్యాయపు పద్ధతులను చర్చించి, అదనపు చెరకు లభిస్తున్న ప్రాంతాల ఫ్యాక్టరీలకు చెరకు అదే కాలపరిమితిని హెచ్చించవలసిందిగానూ, కటింగ్ ఆమలుకు నివ్వడం, దలవలి సుగర్సు రమసరిస్తున్న అన్యాయపు పద్ధతుల నరికట్టవలసి దిగానూ ప్రభుత్వాన్ని కోరడమూ తీర్మానించారు. దల్లవల్లి సుగర్స్‌వారు సాగిస్తున్న అన్యాయపు పద్ధతులపై విచారణ జరిగింది అటువంటి అక్రమాలు జరగకుండా తగ్గడం తీసుకోవాలని కోరారు.

బెల్లి ధరలు పడిపోయిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ కార్యవర్గం వేరొక తీర్మానం చేసింది.

ప్రస్తుతంవున్నధరలు పుత్పత్తిదారులకు కిట్టుబాటు కాకున్నవనీ బెలం ఎగుమతులకు సౌకర్యాలు కలిగించాలనీ బెల్లం నిలవకు గోడౌన్ ఏర్పాటూ బెల్లం నిలవలమీద అప్పు ఏర్పాట్లు చేయవలసిందనీ కోరారు.

రాష్ట్రంలోని మెరక ప్రాంతాలలో ఆహార సమస్య ఇప్పటికే తీవ్రరూపం ధరించిందనీ, తటువంటి ప్రదేశాలలో చౌకదిపోటు తగినన్ని తెరవ వలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

ఇంజరు భూములను పేదరైతులకు పట్టాలివ్వాలనీ, అడవి ఇంజరు రైతులమీద అటవీ అధికారుల దౌర్జన్యాలను అపివేయవలసిందిగానూ, కూడా కార్యవర్గం తీర్మానించింది

గుంటూరులో రు 80 లక్షల అమ్మకం పన్ను అక్రమ వసూళ్ళు

వెంటనే నిలుపుదల చేయాలని శాసన సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కనపర్తి నాగయ్య హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 2

గుంటూరుజిల్లాలో అమ్మకంపన్నుశాఖ ఉద్యోగులు చేస్తున్న అక్రమ వసూళ్ళను వెంటనే నిలుపుదల చేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె నాగయ్య మొన్న శాసనసభలో ప్రసంగిస్తూ అన్నారు

(అలవ్యంగా అందిన ఈ వార్తను నేడు యిస్తున్నాము.-సం.)

మొదట తాము అనుకున్న అందనాల మేరకు అమ్మకంపన్ను వసూలు కాలేదని సుమారు 80 లక్షల రూపాయల మేరకు అమ్మకం పన్ను శాఖ ఉద్యోగులు వర్తకుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్నారు వివిధ వర్తక సంఘాలకు కోటాలు విధిస్తున్నారు ఐరన్, ప్యాన్సీ, జనరల్ మర్చంట్సు, గ్రెయిన్ మర్చంట్స్ మొదలగు సంఘాలవారికి ఈ విధంగా కోటాలుయిచ్చి వసూళ్ళు గావిస్తున్నారు మార్చి నెలలో ఈ 80 లక్షలు వసూళ్ళనట్లు చూపి తిరిగి ఏప్రిల్ నెలలో వాటను చేస్తామని ఏప్రిల్‌నెల తారీకులతో రశీదులు కూడా యిస్తున్నారని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

ఇది చిన్న వ్యాపారస్తులకు ఎంతో భారకరంగా తయారైంది. గుంటూరులోనే కాకా దావట్ల మొదలైన ప్రాంతాలలో కూడా నిర్బంధంగా ఈ అక్రమ వసూళ్ళను కొనసాగిస్తున్నారు, ఇది వ్యాపారస్తులపై దారుణమైన నిర్బంధమేగాక, ప్రభుత్వాన్ని మోసం చేయడంకూడా ఎందుకంటే రు 80 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు జమ చూపి ఆ తరువాత తిరిగి యిచ్చివేయడానికి పూనుకోవడంమంటే మోసం తప్ప మరేమీకాదు అయిన వివరించారు

కార్మికుల వేతనాల గురించి మాట్లాడుతూ వేతనాల బోర్డు నిర్ణయాలను అమలుజరుపనందుకు విమర్శించారు.

ఎన్ జి వో లు ధరలు పెరుగుదల దృష్ట్యా తమ కరవు భత్యాన్ని పెంచవలసింది గా కోరుతున్నారు. ధరలను స్థిరీకరించితే మీకు కరువు భత్యం పెంచవలసిన అవసరం ఉండదనివారు స్పష్టంగా చెబుతున్నారు

అందువేత ధరలను స్థిరీకరించండి. నేడు ధరలను పెంచివేసి బ్లాక్‌మార్కెట్ వర్తకులు యదేచ్ఛగా తమ అక్రమవ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ దొంగవర్తకుల్ని అరికట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా అని అడిగారు సహకార, భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చే ప్రభుత్వంగా ఉన్నంతవరకు యీ సమస్యలను పరిష్కరించలేమని శ్రీ నాగయ్యగారు అన్నారు

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చను ముగిస్తూ, ప్రధాని శ్రీ నెహ్రూ హైదరాబాద్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చాలా నిక్కచ్చిగా ఆంధ్ర పదేశకు జరుగుతున్న అన్యాయాలను వివరించారనీ, ఇదుకు వారికి అభిన దనల్లు అన్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవాలని అన్నారు. అదే విధంగా రాజమండ్రిపట్ట రైలు - మనేకను రైలుబండ్లు వంతెనగా మార్చి నిర్మాణం జరపాలని కోరారు గ్రామీణ విద్యుత్ శక్తి సరఫరాకు రు 60 లక్షలు కేటాయించారనీ, ఇది ఎంతమాత్రం సరిపోదనీ అన్నారు.

నాగార్జునసాగర్‌నుండి వచ్చేయేరు అయిదు లక్షల ఎకారాలకు నీరు అందించుతామని ప్రభుత్వం వాగ్దానంచేస్తూందనీ, కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నిమెంటు వగైరా సరఫరా లేక మూడు వారాలుగా పనికుంటుపడిందనీ మరోవైపు మాదర్శ సిమెంటు ఫ్యాక్టరీలో సిమెంటుకు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకు టున్నారనీ శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు

తెలంగాణాలో ఏప్రిల్ 1 వ తేదీ నుండి బారీస్థాయిలో ప్రత్తిపం ఉన్న పన్నుపై నూటికి 45 వంతులు హెచ్చిస్తున్నారనీ ఇది అన్యాయమనీ అన్నారు.

ఉద్యోగులలో పెచ్చుపెరుగుతున్న అవినీతి, అక్రమార్జనలను గురించిజెబుతూ కరీంనగర్ జిల్లాలో సివిల్ హాస్పిటల్‌లో ఒక యువ డి.సి.సి ముగ్గురు కార్యదర్శులు ఉన్నారనీ వారు అమ్ముకోవడం, లంచాలు తీసుకోవడం జూపుటంగా జరుగుతున్నా అతనిపై ఎట్టిదర్యా తీసుకోలేదనీ అన్నారు నల్లగొండ జిల్లాలో మంత్రిగారి క్యాంపుక్లర్కు బార్ అసోసియేషన్ అధ్యక్షుని కొట్టారని, కాని అతనిపై ఎట్టి దర్యా తీసుకోలేదనీ అన్నారు.

వరంగల్ జిల్లాలో ఆరేళ్ళు బుర్రయ్య అనే అరుపు సహకార సంఘానికి 8 లక్షలు బాకీపడి ఎగవేసి దాపోటంగా తిరుగుతున్నప్పటికీ ఎటువంటిదర్యా తీసుకోవడంలేదనీ ఖాని కొంనుపాక గ్రామంలో ఒక వ్యక్తి రు 1500 బాకీఉండి కొద్దిగా అలస్యంగా దెబ్బ కట్టినిపిన నప్పటికీ ఒక సంవత్సరం పోయినా తరువాత అతనిని ఉరుపుడు అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచుతున్నారని ఇటువంటి అక్రమాలనుఅరికట్టాలనీ అయనకోరారు

అక్రమ వసూళ్లను ఖండిస్తూ వివిధ పార్టీల శాసనసభ్యుల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 2

శాసనసభ్యులు శ్రీ కె నాగయ్య శ్రీ ఎ. రాజగోపాలనాయుడు శ్రీ కె నాగయ్య శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు అమ్మకం పన్ను అధికారులు అధ్యాన్ను వసూళ్ళ పేరుతో సాగిస్తున్న దట్టనిరుద్దమైన వసూళ్ళ గురించి ఈవిధంగా ప్రకటిస్తున్నారు:

అమ్మకం పన్ను అధికారులు అధ్యాన్ను వసూళ్ళు పేరిట దట్ట దుర్దంగా ధనం వసూలుచేసి, అటు తరువాత దానిని తిరిగి యిచ్చివేస్తున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంమాఅధిలాష కొన్నిచోట్ల వసూలు చేసినది మనుగానే ఇచ్చివేస్తున్నారు ఇతర చోట్ల ఒకవారంలో యిస్తున్నారు గుంటూరు జిల్లాలో ఆ విధమైన వసూళ్ళు, తిరిగి యివ్వడాలూ జరిగినట్లు శ్రీ కె. నాగయ్య శాసనసభలో ఎలరించారు. పాలకొల్లులో జరిగిన కొన్ని ఘటనలను శ్రీ తెన్నేటి విశ్వనాథ రివెన్యూమంత్రి దృష్టికి తెచ్చారు ఒక్కొక్క సర్కిలులో ఇంతడబ్బు వసూలుచేయాలనీ ఈ కింది పద్ధతిలో వసూలుచెయ్యాలనీ అదేశించిన పరిశీలనగా రాష్ట్రి వ్యాపితంగా సాగిందనుదుతున్న కార్యక్రమంలో పైవి ఒక భాగం మాత్రమే. తమ ప్రాంతంలో వసూళ్ళు బాగా చేసినట్లు చూపడానికి, అహేతుకృతి సంపాదించడానికి. అనేసర్లు ఈ పని చేస్తున్నారు. వసూలు చేసిందే లెక్కల్లో కనబడుతుందిగాని, తిరిగి యిచ్చినది కనబడదు కనక వారి పద్ధతి తొక్కుతున్నారు.

అనేక సందర్భాలలో వసూలు చేసినదబ్బుకీ, తిరిగి యిచ్చిన దానికి పట్టి కాగితం మీద రశీదు లిస్తున్నారు. అది తెలుసు. ఈ పద్ధతిలో పెద్దమొత్తం ధనాపహరణ జరిగే అవకాశం వుంది.

ప్రభుత్వం వెంటనే ఈ పద్ధతిని మానివేయాలనీ. ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన దారిమీద గట్టి చర్య తీసుకోవాలని కోరుతున్నాము.

మోటారు కార పరిశ్రమ ఉత్పత్తిలో పురోగతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 3

భారతదేశంలో ప్రయాణికుల కార్లఉత్పత్తి 1954 లో 88 శాతం పెరిగింది, 1953 లో 15 711 కార్లు ఉత్పత్తి కాగా 54 లో 29, 228 ఉత్పత్తి చేయబడినాయి

అదేకాలంలో కార్లలో దేశంలో తయారయ్యే విడిభాగాల పరిమాణం కూడా పెరిగింది ఎనానిడర్ కార విభాగాలలో 78 శాతం మన దేశంలో తయారయ్యేది 1954 లో 88 శాతం అవుతుందని రాజకీయ కేంద్రంలో కార్లు అమ్మడం అవుతున్నాయి కాని కలిపిగా ఇతర రాష్ట్రాలలో కూడా ప్రతి సంవత్సరం ఏయుట్ కార్లలో 54 నుండి 70 శాతం వోల్టు విభాగాలు ఇతర రాష్ట్రాలలో కూడ ప్రతి స్టాండర్డు కార్లలో 60 నుండి 70 శాతం నిండుకు మారుతు దేశీయ విభాగాల శాతం పెరిగింది.

ఉత్పత్తి ఎక్కువైనప్పటికీ కార్లకు కొనుగోలు కాని, కొన్నిసార్లు ముఖ్యమయిన లక్షణాలను మనం గమనించడం లో తప్పుపడుతుంది డిమాండ్ ఎక్కువగానే వుంది. దిన్నకొనుగు తయారు చేయటానికి ప్రభుత్వం యోచిస్తున్నది. చిన్నకార్ల ఉత్పత్తికోసం ప్రభుత్వానికి అందినాయి అని ఎరిగిందట ఉపయోగిస్తాయి

కార్ల పరిశ్రమలోనూ అనుబంధపరిశ్రమలు కూడా పెరుగుతున్నవి. 1954 లో మనదేశం 26 కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి జరిగింది. ఆ క్రితం సంవత్సరం ఉత్పత్తి 22.5 కోట్లు మాత్రమే.

అమెరికా కోటీశ్వరుల ఏజెంటుగా వ్యవహరిస్తున్న బిషప్ ప్రధాని : మాస్కోరేడియో వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 3

బ్రిటిష్ ప్రెంచి విదేశాంగ విధానాలమధ్య అభేదం ఇంగ్లీషు ఛానల్‌కన్నా పెద్దదే అని బ్రిటిష్‌వధానివిల్సన్‌కీ, ప్రెంచిఅధ్యక్షుడిగోర్ మధ్య జరిగిన సంభాషణల్లో స్పష్టమయిందని మాస్కోరేడియో వాఖ్యాత వ్లాదిమీర్ దునాయేవ్ వ్యాఖ్యానించాడు. బ్రిటిషాధిపత్యాన్ని పొగుడుతూ, అమెరికా నాడెత్తున ధాలర్ నిలువనూ దెబ్బతీసే దర్యలకు పూనుకోవద్దనీ డిగోర్‌కి సద్బుద్ధిచెప్పడమే. పారిస్‌కి విల్సన్ రాకలో ప్రధానోద్దేశం "విల్సన్ త్వరలోనే అమెరికా వెళ్ళబోతున్నాడు. అప్పుడు అమెరికా వారికి కొంత ఉత్సాహకరమైన సమాచారం అందజేయగలం.లనేది అయన అభిలాష" అని అయన అన్నాడు.

పారిస్ సంభాషణల్లో విల్సన్ పట్టిన రాష్ట్రాల అభినేతలలో ఒకరుగానే కాక, అమెరికా పెట్టుబడిదారీ వర్గాల ఏజంట్లుగా వ్యవహరించారు.' అని అయన విమర్శించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "బ్రిటన్ నాయకత్వ కోసం ప్రపంచం ఎదురుచూస్తున్నదా"వి విల్సన్ అన్నారని వార్త ఈ నాయకత్వం వహించాలంటే దేశంలో బలం కావాలన్నాడు

వియత్నాం సమస్యపై మౌనం

విల్సన్ - డిగోల్ చర్చల్లో వియత్నామ్ సమస్య ప్రస్తావన కొరలేదనీ, ఈ సమస్యపై ఉభయులు వైఖరి సరస్వరం విన్నం కావడమే ఇదుకు కారణమనీ బ్రిటిష్ విదేశాంగమంత్రి మైకేల్ స్టూవర్ట్, పారిస్‌నుండి తిరిగివచ్చి పత్రికా గోష్ఠిలో తెలిపారని లండన్ వార్త

మానుకోట తాలూకాలో తిండి గింజలకు కటకట

మానుకోట, ఏప్రిల్ 3

వరంగల్‌జిల్లా మానుకోటలో నియ్యం నిలువలుచేసే కొట్లలో తత్తిగా వుంచిన గ్రామంలో కిలో నియ్యంకూడ దొరుకుటలేదు ప్రభుత్వంవారు లారీలకొద్దీ దొరుకుతి యిస్తున్నారు కాని కిలో నియ్యం అమ్మటానికి మాత్రం అనుమతిలేదు నియ్యం దొరకక ప్రజలు దొంగదాటున రూపాయికి కిలోచొప్పున కొంటున్నారు

మొగల్తూరు బాక్ ఉపాధ్యాయుల సభ

నర్సాపురం ఏప్రిల్ 3

తణ గోదావరి జిల్లా మొగల్తూరు బ్లాక్ ఉపాధ్యాయుల మహాసభ నర్సాపురం శ్రీ తాటంకి వారి సత్రంలో శ్రీరామకోటేశ్వరరావు గారి అధ్యక్షతను జరిగింది.

నర్సాపురం మొగల్తూరు బ్లాకు విలీనం అయిన తర్వాత జరిగిన ప్రథమ మహాసభ ఇదే, కన్వీనర్ నివేదిక ఆమోదించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. (పి. వి.)

కలకత్తా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతిష్ఠకు దెబ్బ

కమ్యూనిస్టు పార్టికి 7, పోటీ పార్టీకి 16 సీట్లు లభ్యం

కలకత్తా ఏప్రిల్ 1

కాంగ్రెస్ ప్రతిష్ఠ దేశంలో అనలే తక్కువగా వుంది. కలకత్తా కార్పొరేషన్ ఎన్నికలలో అది మరీ తగ్గిపోయింది. కార్పొరేషన్‌లో కాంగ్రెసుకు మెజార్టీరాలేదు సరికదా ప్రతిష్ఠాస్థానాలు కొన్నిచోటలో అది వోడిపోయింది కూడా కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ జోగేంద్రలాల్ షాహోవోటమి ప్రత్యేకంగా చెప్పదగినది.

కేరళలో మాదిరిగనే ఇక్కడకూడా డిపెన్యూలుగావున్నవాడు ఎన్నుకోబడడం కాంగ్రెసుకు మరొక పెద్దదెబ్బ ఈ ఎన్నికలలో ఏడుమంది డిపెన్యూలు పోటీచేశారు వారిలో ఆరుగురు ఎన్నుకోబడ్డారు. వారంటు జారీఅయిన వేరొకరు కూడా పోటీ కిసిరెగేడు

ఎన్నుకోబడిన సభ్యులపార్టీలు ఈ విధంగా వున్నాయి: పోటీ కమ్యూనిస్టులు 37 మందిని నిలబెట్టేరు వారిలో 16 మంది ఎన్నికయ్యారు వారిలో అయిదుగురు డిపెన్యూలు ఒకరు రహస్యంగా వుంటున్నవారూను కమ్యూనిస్టుపార్టీ 12 మందిని నిలబెట్టింది. వారిలో ఏడుగురు నెగ్గారు. వీరుగాక ఇంకా కొందరిని పార్టీలు నిలబెట్టింది అటువంటివారు ముగ్గురు ఎన్నికయ్యారు. వీరిలో ఇద్దరు స్వతంత్రులూ ఒకరు కమ్యూనిస్టు యూనిటీ కమిటీకిచెందినవారున్నూ రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ఎనిమిదిని నిలిపింది. వరుగురు నిలబడగా మిగిలిన అతివాద పార్టీల ప్రతినిధులెవ్వరూ విజయం పొందలేదు. మిగిలిన స్థానాలు ఎనిమిదిచోటికి యు ఎస్. తరపున ఎన్నుకోబడినవారు ఇండిపెండెంట్లే

పి. పి. ఐ (ప్రాక్సిడ్లాను. ఎస్ ఎస్ పి- పి. ఎస్ పి లు కలిసి ఏర్పడినది) ఎనిమిదిస్థానాలను గెలుచుకొంది. వారిలో ఇద్దరు ఇండిపెండెంటు వారిలో ఒకరిని ఎస్. ఎస్ పి. వారూ, కాంగ్రెసువారూ ఎవరికివారే తమవాడు అంటున్నారు.

మరొక ఎనిమిది మందిలో ముస్లింలు నివసించే ప్రాంతాలనుండి ఎన్నికయిన ముస్లిం ఇండిపెండెంట్లు ముగురున్నారు ఇ కొకరు జనసంఘీయుడు. మరి ఇద్దరు కాంగ్రెసును దిక్కరించి అధికార అభ్యర్థులకు పోటీగా నిలబడి కాంగ్రెసును చితికిపోయేలా తిరుగుబాటుచేసారు. మరో ఇద్దరి రాజకీయాభిప్రాయాలేమిటో తెలియదు

ఈఇ డిపి డెబ్బుకొంతమందినపోటీతో కాంగ్రెస్ కార్పొరేషన్‌లో మెజార్టీ సంపాదించడమన్న శేరళలో లాగనే ఇక్కడా డిపెన్యూలను ప్రభుత్వం నిలవక పోవడమే అడగడం వారికి మెజారీ లభిస్తుంది కాని కలకత్తాలో రాజకీయ కేంద్రంలో కాంగ్రెసు పరంగా ఏయుట్ కార్డులో 64 నుండి 70 శాతం వోటుమి ఇతరత్రా రాజకీయాలలో కూడ ప్రతిపక్షాలు ఎన్నికల సమీక్షకు సమయం కాదు కాని, కొన్నికొన్ని ముఖ్యమయిన లక్షణాలను మనం గమనించడం లో తప్పుపడుతుంది నగరంయొక్క వాయువ్య తూర్పు నైరుతి దిశలలో పేదలవోటు కాంగ్రెసు ప్రధానంగా ఎన్నుకోబడింది కార్మికులు నివసించే పేటలలో బాగా వోడిపోయింది. కలకత్తానగరం వోటర్లలో అత్యధికభాగం కాంగ్రెసుకు వ్యతిరేకంగా వోటుచేశారు

కలకత్తానుంచి పట్టణంలోకూడ మిశ్రాలు మజాలువారిగా వోట్లు పడ్డాయని స్పష్టంగా కనిపిస్తూంది ముగ్గురోదయ ముఖ్యంగాముస్లిం ఇండిపెండెంట్లకు వోటు చేశారు. పీ హెచ్. మహ్మారీ జనతా అధికభాగం కాంగ్రెసును బలపరచింది బెంగాలీ కార్మికులూ మధ్యతరగతులూ అతివాద పార్టీలను బలపరిచారు. గతంలో జరిగిందదే అందుకో మార్పులేదు నేడూ అదే జరిగింది. అయితే ఒక్కటి చెప్పవచ్చు. కాంగ్రెసు విధివరలోబంధపడుతూ వచ్చిన వారు ఇప్పుడు మారుతు బున్నారు.

పలితాలు ప్రకటించబడిన తర్వాత ఐక్య సంఘటన సమావేశం తమ అభ్యర్థులకు ఓట్లిచ్చిన ప్రజానీకాన్ని అభినందిస్తూ ఒక ప్రకటన చేసింది సంఘటన నాయకులు, అభ్యర్థులు చాలమంది జైళ్ళలోవుండగా ప్రచారంచేయడం చాల కష్టమయి దన్నారు ఎన్నుకోబడిన డిపెన్యూలను విడుదల చేయాలని కోరుతూ అ కోరికను బలపరచవలసిందిగా పి. సి. బి కి కూడా కోరారు

త్వరలో ఐక్యసంఘటన ప్రతినిధులు ప్రభుత్వాన్ని కలుసుకొని తమదిమా ధ్రక్తి వాదిస్తారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం కేరళలో కన్నభిన్నంగా వ్యవహరిస్తుందను కొనడంలేదు.

ఇక కొద్ది రోజులలోనే అయిదుగురు ఎల్డర్‌మెన్ ఎన్నిక కూడా ముగుస్తుంది. ఈ ఎన్నిక సాధారణ మెజార్టీ పద్ధతిపై జరుగుతుంది ఎన్నుకోబడే అయిదుగురిని కొన్నిరోజు 84 మందిలో కాంగ్రెసుదే మెజార్టీ. కనక ఈ అయిదుగురినీ తమ వారినే తెచ్చుకొంటారు. కార్పొరేషన్‌లో కాంగ్రెసు పెత్తనమే కొనసాగుతుంది. (ఐ పి ఏ.)

శాంతి సంఘం పిలుపు

(1 వ పేజీ తరువాయి)

కరంగా వుందని శ్రీమతి అరుణాసఫాలీ అన్నారు

కాని ఆ విధానాలు కొరియాలోవలెకే యిక్కడకూడ పూర్తిగా ఓడిపోవడతాయనీ డా॥ అనూప్‌సింగ్ చెప్పారు.

ప్రజల కోర్కెలకు విరుద్ధంగానూ ప్రపంచ అభిప్రాయానికి విరుద్ధంగాను మానవజాతి మనుగడకే వ్యతిరేకంగా అమెరికా ప్రభుత్వం యీ ప్రమాదకర పద్ధతి

అభివృద్ధికర శక్తులకు చైనా చర్యలు నష్టకరం

పాలస్తీనా గోష్ఠిలో చైనా ప్రతినిధికి శ్రీ కృష్ణమీనన్ సమాధానం

కైరో, ఏప్రిల్ 3

పాలస్తీనాపై జరుగుతున్న అంతర్జాతీయ గోష్ఠికి వచ్చిన పెకింగ్ ప్రతినిధి వర్గనాయకుడు తన పూర్వస్థానికి అభ్యంతరం చెప్పనందుకై శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు దుయ్యబట్టారు.

"తమ సరిహద్దులలోజరిగే దుర్రాక్రమణను ఎదుర్కొనేటందుకు శాంతికాముక దేశం పేదయినప్పటికీ ఆర్థికంగానూ సాంఘికంగానూ, రాజకీయంగానూ బలం కూడ్చుకోవడం అవసరం. సామ్రాజ్యవాదం అనేక చోటల సరిహద్దులలో దుర్రాక్రమణ జరుపుతూంది అనిదంగా దుర్రాక్రమణకు గురిఅవుతున్న దేశాలలో భారతదేశం ఒకటి."-అని అన్నందుకు చైనా ప్రతినిధి అభ్యంతరం చెప్పేడు.

చైనా పేరెత్తలేదు. కాని శ్రీ మీనన్ అయన కూర్చుండగానే చైనా ప్రతినిధి వేదిక మీదకు వెళ్ళి ఇండియాపై చైనా దురాక్రమణ చేసిందని శ్రీ మీనన్ అన్నారని నిజానికి దుర్రాక్రమణ జరిగినది భారత దేశమేననీ అయన అన్నారు.

దానికి సమాధానమిస్తూ శ్రీ కృష్ణమీనన్ ఇలా అన్నారు.

"నేను బుద్ధిపూర్వకంగానే చైనా పేరు ఎత్తలేదు. ఇప్పుడు జరుగుతున్నది పాలస్తీనాపై గోష్ఠి, చైనా - భారత్ తగాదాల చర్చాగోష్ఠి కాదు. సరిహద్దు తగాదాసమస్యలో తన తప్పు మన్నుల్లో కలక వేస్తూంటే గుమ్మరికాయల దొంగలా ఖిలాణి తడుముకుంటున్నాడు. చైనా ప్రతినిధి"

అటు తర్వాత శ్రీ మీనన్ అకారణంగా భారతదేశం మీద చైనా జరిపిన దాడిని వివరంగా వర్ణించి, చైనా చర్యలు ప్రపంచంలోని అభివృద్ధి శక్తులకు ప్రమాదకారులుగా వున్నాయన్నారు.

చైనా ప్రతినిధి రెండవమాట మీనన్‌కు సమాధానంగా మాట్లాడడానికి అనుమతి కావాలన్నాడు. కాని ఇవ్వబడలేదు ఆ విధంగా ఇచ్చినట్లయితే తాన సభలోంచి పోతానని శ్రీ వి. కె కృష్ణమీనన్ ఖండితంగా తెలిపారు.

విజయవాడలో లాన్-టెన్నిస్ తూర్పు మండల ఫైనల్సు

ఇండియా వియత్నాంలమధ్య

విజయవాడ, ఏప్రిల్ 4

దేవిస్‌కప్ తూర్పు మండలం 'బి' ఫైనల్ లాన్ టెన్నిస్ పోటీలు ఈ నెల 10 నుండి 12 వరకు విజయవాడ జింఖానాక్లబ్‌గ్రౌండ్సులో జరుగుతాయి ఫైనల్సులో ఇండియా వియత్నాం టీములు పాల్గొంటాయి.

ఆసియా - ఆఫ్రికా సంఘీభావ ఉద్యమ మహాసభ వాయిదా

కైరో, ఏప్రిల్ 3

మే 9 నుండి 16 వ తేదీ వరకు జరగవలసిన ఆసియా ఆఫ్రికా సంఘీభావ ఉద్యమ మహాసభ ఘనా ప్రభుత్వ సూచనపై వాయిదా వడింది.

హైద్రాబాద్‌లో మాంసపు దుకాణాల మూసివేతకు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 3

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాంసపు వర్తకుల నుండి అధికంగా పన్నులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా రేపటినుండి నగరంలో మాంసపు వ్యాపారాన్ని నిరవధికంగా మూసివేయాలని మాంసపు వ్యాపారుల సంఘం నేడిక్కడ నిర్ణయించింది.

కైళ్ళకు హోటళ్ళకు మాంసపు సరఫరాను నిలిపివేయాలని మాంసం విక్రయశాలలన్నింటినీ మూసివేయాలని సంఘం ప్రకటించింది.

అప్రతిహతంగా సాగుతున్న ఖిలాయ్ విస్తరణ పథకం

రాయపూర్, ఏప్రిల్ 1

నేటితో ప్రారంభమౌతున్న నూతన ఆర్థిక సంవత్సరం పూర్తయేసరికి ఖిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తిరేటు 17 లక్షల టన్నులకు చేరుకుంటుందని ఖిలాయ్ కర్మాగార జనరల్ మేనేజరు శ్రీ జి. డబ్లు సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు. ప్రస్తుతం యీ కర్మాగారంలో ఉత్పత్తి రేటు ఏడాదికి 13 లక్షల టన్నులు వున్నది.

కర్మాగారంలో ఉత్పత్తి రేటును 1967 నాటికల్లా ఏడాదికి 25 లక్షల టన్నులకు పెంచేందుకుగాను రూపొందించబడిన విస్తరణ పథకాలు అనుకున్న విధంగా అమలు జరుపబడుతున్నాయి.

ప్రభుత్వరంగంలో నెలకొల్పబడిన మూడు ఉక్కుకర్మాగారాలలో ఖిలాయ్ ఒకటి 64-65 సంవత్సరంలో ఈ మూడు ఉక్కు కర్మాగారాల్లోను ఖిలాయ్ అత్యధిక ఉత్పత్తి సాధించిందని నేడు అధికారులు వెల్లడించారు

కర్నూలు జిల్లాలో ధాన్యం సేకరణ

కర్నూలు, ఏప్రిల్ 3

కర్నూలుజిల్లాలో ఇప్పటికి 2 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించడం అయినదని జిల్లాకలెక్టరు శ్రీ జి ఆర్ నాయర్ నేడు పత్రికలవారితో అన్నారు. ఇంకా 3 లక్షల టన్నులు సేకరించవలసివుంది.

ఎమ్మిగనూరు సంబాయితీని ఏప్రిల్ 1 నుండి మున్సిపాలిటీగా మార్చుతామని అయన అన్నారు.

కాకినాడ రేవుకు రేడియో టెలిఫోన్ సౌకర్యం

కాకినాడ ఏప్రిల్ 3

ఓడనుండి తీరానికి, తీరంనుండి ఓడకు మాట్లాడడానికి వీలుగా కాకినాడ రేవువద్ద రేడియో టెలిఫోన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగింది.

అందు రేవుకుకూడా త్వరలో ఇటువంటి సౌకర్యాన్ని కలిస్తాడు.

మంత్రి వర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

నేడు కేంద్ర మంత్రివర్గ అత్యవసర సమావేశం జరిగింది. షేక్ అబ్దుల్లా విదేశాలలో జరుపుతున్న కార్య కలాపాలను గురించి చర్చించాడు. కాని మంత్రివర్గం ఏ నిర్ణయానికి రాలేదు.

అబ్దుల్లాను తిరిగి వచ్చిన విదేశాంగ కార్యదర్శి శ్రీ ఏ యస్. ఝా ప్రధానమంత్రికి, విదేశాంగమంత్రికి ఇతర మంత్రివర్గ సభ్యులకు అబ్దుల్లా కార్యకలాపాలను గురించి వివరించాడు.

సోమవారం లోక్‌సభ సమావేశం జరగనుకనుండు మరోసారి ఉన్నత స్థాయిలో మంత్రివర్గం ఈ విషయమై చర్చించుకుంది.

సమావేశం అనంతరం తనను కలుసుకొన్న పత్రికా విలేకరులతో ప్రధానమంత్రి మాట్లాడుతూ, "ఏమైనా చెప్పవలసిందు చే పార్లమెంటుతో చెబుతాను" అని అన్నారు.

చౌ - ఎన్ - లైతో చర్చలకు తానే చొరవ తీసుకున్నానని అబ్దుల్లా

చైనా ప్రధాని చౌ-ఎన్ - లైతో చర్చలు జరిపే విషయంలో తానే ముందు చొరవ తీసుకొన్నానని షేక్ అబ్దుల్లా నేడు కైరోలో అవలీలు వార్తలు వెలువడ్డాయి.

యుద్ధవిరమణరేఖ కావల ఏమి జరుగుతున్నదో తెలుసుకుందామనే తానట్లు చేశానని అయన చెప్పుకున్నాడు.

పాక్ - చైనాలమధ్య జరిగిన సరిహద్దు ఒప్పందం తాత్కాలికమైనదేనని తనతో చెప్పారని, ఆ ఒప్పందాన్ని సంపూర్ణ పాత్ర భౌమాధి పత్యంగల' కాశ్మీర్ ప్రభుత్వం అమోదించినప్పుడే సరిహద్దు విషయంలో తుదినిర్ణయం జరిగినట్లు అవుతుందని చైనా ప్రధాని అన్నారని చెప్పాడు.

ప్రస్తుతం అస్థిరతం పాకిస్తాన్ అధినాయకత్వం ఉంటకనుక చైనా పాకిస్తాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నదని చౌ-ఎన్-లై తనతో చెప్పారని తెలిపాడు.

యుద్ధ విరమణరేఖ కిరువైపులా వున్న భూభాగాలు కాశ్మీర్ ప్రజలవేనని, ఈ భూభాగాలు కలిపి ఒక సంపూర్ణ పాత్ర భౌమాధికారంగల ప్రభుత్వం అక్కడ ఏర్పడాలని తాను కోరుతున్నానని అబ్దుల్లా అన్నారు.

చైనా-భారతదేశాలమధ్య వివాదంగురించి అడిగిన ప్రశ్నలకు అయన జవాబు యిస్తూ "శాంతియుత సంప్రదింపులద్వారా ఆ సమస్యను పరిష్కరించుకోవాలని చైనా కోరితే ఇంకా మంచి మరతులకోసంనెహ్రూ జనసమరంగా చైనాపైన ఒత్తిడి పెట్టారని చౌ-ఎన్-లై తనతో చెప్పారని అన్నారు.

చైనా భారత ప్రజలకు మధ్య అడ్డంకులు ఏమీలేవని అందరూ ఆసియా వాసులేనని, బలవర్యారని షేక్ అబ్దుల్లా నిన్న ప్రకటించాడు.

అంతరిక్షంలో అణు రియాక్టరు

అమెరికా ప్రయోగం

కాలిఫోర్నియా, ఏప్రిల్ 6

250 పౌనుల బరువైన అణురియాక్టరును, నిన్న రాత్రజ్జాలు అంతరిక్షంలోకి వదిలారు సుదీర్ఘములయిన రోదసి యాత్రలలో మానవుని తీసుకుపోయే టందుకు నుపుగా దీనిని నిర్మించాడు.

ఈ రియాక్టరు ఒక చిన్న యంత్రానికి విద్యుచ్ఛక్తి నందిస్తుంది దీనిని రేడియో సంకేతాలద్వారా నియంత్రించవచ్చును రేపటి కది పూర్తి శక్తితో పని ప్రారంభిస్తుంది ఈ రియాక్టరు భూమి నుండి 700 మైళ్ళ ఎత్తున పరిభ్రమిస్తూ వుంటుంది.

జౌళి పరిశ్రమ కేంద్ర వేతనాల సంఘ సమావేశం

ఢిల్లీలో, ఏప్రిల్ 7,8 తేదీల్లో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

నూలు, జౌళి పరిశ్రమల కేంద్రవేతనాల బోర్డు సమావేశం ఏప్రిల్ 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరుగుతుంది. 1958 నుండి 64 వరకు ఈ పరిశ్రమలోని వివిధ సంస్థలు చెల్లిస్తున్న కనిష్ట మూల వేతనాలకు కదుపు తత్వాలకు చెందిన విషయాలను పరిశీలిస్తుంది.

'ఆంధ్ర పురాణా'నికి శ్రీ గోపాలరెడ్డి ప్రశంస

హైద్రాబాద్, ఏప్రిల్ 2

శ్రీ మదుపానంపల సత్యనారాయణశాస్త్రి రచించిన ఆంధ్ర పురాణం ఇటీవల తెలుగు సాహిత్యంలో వచ్చిన కావ్యాలలో అత్యుత్తమమయినదని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (యం ఏ) నేడిక్కడి ప్రకటించారు.

శ్రీ గోపాలరెడ్డి నేడిక్కడ 'ఆంధ్ర పురాణం' రెండవ సంపుటిని ఆవిష్కరించారు

ఇకముందు తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేందుకు, తెలుగు రచయితలలో పరిచయం పెంపొందించుకునేందుకు తాను ఎక్కువ కాలాన్ని వినియోగిస్తానని శ్రీ వి గోపాలరెడ్డి అన్నారు. ఉత్తమ సమాజ నిర్మాణంలో రచయితలు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని అయన ఉద్బోధించారు.

భారతదేశంలో విద్యాభివృద్ధికి సోవియట్ చేసే సహాయం

ఉభయ దేశాల మధ్యచర్చలు

మాస్కో, ఏప్రిల్ 3

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కిర్పాల్ నిన్న సోవియట్ విద్యాశాఖ మంత్రి శ్రీ వి యొబుటిన్‌ను కలుసుకొని ఉన్నత విద్యలో భారత - సోవియట్ దేశాల సహకారానికి చెందిన సమస్యలపై రెండు గంటల పాటు చర్చలు జరిపాడు.

భారతదేశంలో నెలకొల్పబడుతున్న రష్యన్ అధ్యయన సంస్థకు సోవియట్ చేసే సహకారాన్ని గురించి కూడా ఇతర విషయాలతో పాటు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయంపై ఉభయ దేశాల ప్రతినిధులు వివరంగా చర్చలు సాగించారనీ, దీనిపై త్వరలో ఒక ఒప్పందం చేసుకోబడుతుందనీ తెలుస్తున్నది.

భారతదేశంలోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను అభివృద్ధి చేసే విషయాన్నికూడా వీరు చర్చించినట్లు తెలుస్తున్నది. సోవియట్ సహాయంతో నిర్వహింపబడుతున్న బొంబాయి సాంకేతిక కళాశాలవద్దకుల్లా మిగిలిన కళాశాలను కూడా అభివృద్ధిపరచే విషయాన్నిగురించి చర్చలు సాగాయి ఈ ప్రతిపాదనపట్ల సోవియట్ ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నది.

శ్రీ కిర్పాల్ రష్యానుండి భారత దేశానికి తిరిగి వచ్చేలోపుగా మరోమారు సోవియట్ విద్యామంత్రితో చర్చలు జరుపుతాడు.

65-66వ సంవత్సరానికిభారత-సోవియట్ దేశాల సాంస్కృతిక ఒప్పందాన్ని కుదుర్చుకునే దుకు చర్చలు సాగిస్తున్నాయి ఈ చర్చలలో శ్రీ కిర్పాల్ నాయకత్వాన భారత ప్రతినిధి వర్గం పాల్గొంటున్నది.

ఈ చర్చలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి సోవియట్ ప్రతినిధివర్గానికి రష్యా సాంస్కృతిక సంఘ ఉపాధ్యక్షులు ఎ. ఎ. పెట్రోవ్ నాయకత్వం వహిస్తున్నారు.

అంతకుముందు భారత ప్రతినిధివర్గానికి సోవియట్ సాంస్కృతిక సంఘాల అధ్యక్షులు యస్ కె రోమనోవ్‌స్కి స్వాగతంచెప్పారు

ఉభయదేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు పటిష్టమయ్యేందుకు భారత ప్రభుత్వం చేసే ప్రతిపాదనలను సోవియట్ తప్పక సానుభూతితో పరిశీలిస్తుందని అయన అన్నారు.

సాంస్కృతిక ఆర్థిక రంగాలలో భారత దేశానికి సోవియట్ అందజేస్తున్న సహాయ, సహకారాలకు శ్రీ కిర్పాల్ కృతజ్ఞత ప్రకటించారు.

శ్రీ కిర్పాల్ ఈవిధంగా అన్నారు.

"మన ఉభయదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు, సహకారం నానాటికీ పెంపొందుతున్నాయి ఇవి ఆశ్చర్యకరమైనవిమనమేమీ కాదు ఎందుకంటే రెండు దేశాల ప్రజలు శాంతి, స్వాతంత్ర్యం, సాంఘిక న్యాయం తమ లక్ష్యంగా యెన్నుకొన్నారు.

"భారతదేశానికి సోవియటుచేసినసహాయం కాదు ప్రదానం అ సహాయం చేయటంలో సోవియట్ భారతదేశంవల్ల ప్రదర్శించిన ప్రేమాభిమానాలు ప్రదానం' అని అయనఅన్నారు

కోసిగిన్‌తో అయూబ్ చర్చలు

మాస్కో, ఏప్రిల్ 3

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో నేటి మధ్యాహ్నం నుండి సంప్రతింపులు జరిపాడు.

అయూబ్‌తోపాటు పాక్ విదేశాంగ మంత్రి భుట్టో, తదితరులు వున్నారు.

సోవియట్ యూనియన్‌తరపున కొసిగిన్‌తో పాటు సోవియట్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడు దిమిత్రిచాల్సోవ్‌స్కీ, విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో, విదేశీ వాణిజ్య వ్యవహారాలమంత్రి నికొలాయ్ పట్రోలిచెవ్ వున్నారు.

అయూబ్‌ఖాన్ సోమవారం మికోయాన్‌ను కలుసుకుంటారు.

నేటి చర్చలగురించి ఎటువంటి అధికార ప్రకటన వెలువడలేదు.

అ తర్జాతీయ వ్యవహారాలగురించి, పాక్, సోవియట్ సంబంధాలను గురించి ఈ చర్చలు జరిగినట్లు మాత్రం తెలుస్తున్నది.

ఇదుగుదేశాల పత్రికారాజ్యాలపై నిక కూటాలలో పుడటం వల్ల కలే లాభం కూర్చుతుంది ఈ చర్చల్లో సోవియట్ నాయకులు అయూబ్‌ఖాన్‌కు అండతంగా చెబుతారని పరిశీలకులు నమ్ముతున్నారు

సోవియట్ ప్రధాని కొసిగిన్, అయూబ్‌ఖాన్ ప్రతినిధి వర్గానికి అభ్యోనం చెబుతూ ఈ పర్యటనవల్ల ప్రయోజనం వుంటు దని అన్నారు.

అయూబ్‌కు క్రెమ్లిన్‌లో విందు

మాస్కో, ఏప్రిల్ 3

సోవియట్ యూనియన్ సందర్శిస్తున్న పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ గౌరవార్థం నేడు క్రెమ్లిన్ భవనంలో గొప్ప విందుజరిగింది సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గమూ సోవియట్ ప్రభుత్వమూ సమష్టిగా ఏర్పాటుచేశాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్, ప్రధాని కోసిగిన్ సహా పార్టీ ప్రభుత్వ ముఖ్య నాయకులందాలా నుండి యీ విందుకు హాజరైనారు.

"ప్రముఖ ఘటన"

పాక్ అధ్యక్షుని రష్యా యాత్ర ఉభయ దేశాల సంబంధాల దృష్టిలో ఒక ప్రముఖ ఘటన అని ప్రధాని కోసిగిన్ యీ విందు సందర్భంలో చెప్పాడు. ఈ పర్యటనద్వారా ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలూ, సదవగాహన బలోధికం కాగలవని అయన తన ఆశాభావం ప్రకటించారు

సామ్రాజ్యవాదులు

సామ్రాజ్యవాదులు ఆసియా దేశాలమధ్య కృత్రిమమైన సంఘర్షణలను సృష్టించుతున్నారు. పరస్పర అనుమానాలనూ శత్రుత్వాలను కలిస్తున్నారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక, వలసవ్యతిరేక పోరాటాన్ని బలహీనపరచడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. అయితే వారి ఆటలు నిరాటంకంగా సాగడంలేదు. వాళ్ళు యీ విషయాన్ని గుర్తించుకుంటున్నారు." అని కోసిగిన్ అన్నాడు.

"పరస్పర విశ్వాసం పరస్పర గౌరవం ప్రాతిపదికగా ఉభయ దేశాల మధ్య మైత్రి సహకారం పెంపొందాలనేది మాఆకాంక్ష"అని అయన అన్నాడు.

శాంతి రక్షణకు ఉమ్మడి కృషి యొక్కటైన అవసరం. వివిధ దేశాల అభివృద్ధిని అడ్డుకొట్టేటందుకు, సామ్రాజ్యవాదులు ఆ యా దేశాల స్వాతంత్ర్యాన్ని హరించ జూస్తున్నారు వియత్నాంలో సామ్రాజ్యవాదులుచిచ్చు పెట్టారు. ఆ చిచ్చు విస్తృత చోటున్నదని శాంతికాముకులంతా సమష్టి కృషిద్వారా ఇందొచైనాలో దురాక్రమణను అంత మొందించాలి మానవ సమాజాభివృద్ధికి సంబంధించిన సూత్రాల విషయంలో మనకు వేర్వేరు అభిప్రాయాలున్నవి. నిర్దిష్టమైన అంతర్జాతీయ సమస్యల విషయంలోనూ మనం విబేధిస్తుండవచ్చు. అయితే మానవజాతి శాంతికాముకులనే విషయంలో మాత్రం మనకు పూర్తి యేకాభిప్రాయం వుంది అని అయన అన్నాడు

సామ్రాజ్యవాద, వలస వాదాలవల్ల వ్యతిరేకత, వివిధ జాతులు స్వతంత్రంగా అభివృద్ధి చెందే హక్కు అణ్వస్త్రాల నిషేధం సమగ్ర నిరాయుధీకరణ వంటి విషయాల్లో ఉభయ దేశాల పైకి అరుదైన పొరాయ్యత వుండటం సంతృప్తి కరమైన విషయం అని అయన అన్నాడు. అంతర్జాతీయ వ్యవహారాలలో పరస్పర సహకారానికి యిది మంచి ప్రాతిపదిక అని కోసిగిన్ చెప్పాడు.

తూర్పు పాక్‌నుండి వచ్చిన కాందిశీకులు

గౌహతి, ఏప్రిల్ 3

తూర్పు పాకిస్తాన్‌లో చెలరేగిన మతకొట్లాటల వలితంగా, 64 జనవరి లగాయతు 1 70 606 మంది మైనారిటీ జాతుల ప్రజలు, భద్రత, నివాసముల నిమిత్తం వివిధ మార్గాలగుండా అస్సాం రాష్ట్రానికి చేరుకున్నారని ఈ రోజు ఒక అధికారవర్గ ప్రతినిధి అన్నాడు.

65 జనవరి 31 వరకు, అస్సాం వచ్చిన 1 20 000 మంది సూతన కాందిశీకులకు కాందిశీక శిబిరాలలో వసతి ఏర్పాటుచేయబడింది అని ఆ ప్రతినిధి అన్నాడు

సుమారు 3200 బంధువులకు అస్సాంలోని వివిధ వ్యవసాయక్షేత్రాలలో పునరావాసం కల్పించబడుతుగాను, భద్రతా తీసుకోబడుతున్నాయని, యీ దుకుగాను సుమారు రు 82 లక్షల వ్యయం కాగలదని ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

నర్సాపురంలో 'కాల్ అటెన్షన్ డే'

నర్సాపురం, ఏప్రిల్ 2

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా ఎన్. జి. వో. సంఘం, నర్సాపురం పట్టణ తరగతి ఉద్యోగుల సంఘం, నర్సాపురం పట్టణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం, మున్సిపల్ టీచర్స్ యూనియన్‌ల ఆధ్వర్యమున మార్చి 27 వ తేదీన కాల్ అటెన్షన్ డే' జరిగింది

నిత్యజీవితావసర వస్తువుల ధరలు అరోజు కారోజు పెరుగుతున్నాయి. దాని ధాలనిశీతలతో చిన్నతరగతి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మద్రాసు-మైసూరులాంటి పొరుగు రాష్ట్రాల మాదిరి కడుపునిండా పప్పుతింటే తప్ప కడుపునిండదు అని తీర్మానము చేశారు ఉపాధ్యాయులకు రిటైర్ అవుతరువాత జీవితాంతం పెన్షన్ అమలు జరపాలని మరొక తీర్మానం చేశారు.

వరకు 100 మందికి పయిగా ఉద్యోగులు హాజరయినారు.

దేవరకొండలో

రాష్ట్రోపాధ్యాయ సంఘము దేవరకొండ మండలం, హైద్రాబాద్ నాన్‌గజిటెడ్ ఆఫీసర్సు యూనియన్ ఆంధ్రప్రదేశ్ నాలవ తరగతి ఉద్యోగులసంఘము తరపున 'కాల్ అటెన్షన్ డే' మార్చి 27 న జరిగింది. శ్రీ కె. సుబ్బారావుగారు సమావేశమునకు అధ్యక్షత వహించారు అయన మద్రాసు మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముల ఉద్యోగుల కడుపుతత్వములోని తేడాలను విపులీకరించారు. దినదినము జీవితావసర వస్తువుల ధరలు ఆకాశాన్ను నంటు కొన్నప్పటికి ఉద్యోగులవి తదను గుణ్యమగు జీతాలు పెంచుటకు వస్తువుల ధరలను అదుపులో పెట్టుటకు ప్రభుత్వము సిద్ధంగా లేదు. గావున ఉద్యోగులు ఐక్యతతో తమ తమ సంఘములను పటిష్ట పరచి హక్కుల సాధనకు పోరాడుటకు ఎల్లవేళలా సిద్ధముగా ఉండవలెనని విజ్ఞప్తి చేశారు అనంతరము శ్రీ పి. నరుసు ప్రసాద్ మాట్లాడాడు.

మద్రాసు మైసూరులోవలె కడుపుతత్వము ఇవ్వవలెనని, పే కమిషనులో ఉద్యోగులకు ప్రాతినిధ్యము ఇవ్వవలెనని, కేంద్రప్రభుత్వోద్యోగులకు సమానముగా హైద్రాబాద్‌నగరములోని ఉద్యోగులకు ప్రత్యేక కంపెన్సేటరీ అలవెన్సు నివ్వాలని తీర్మానాల నామోదించారు

భూస్వామి మనుషులచే పారమ్మ కొండ చెరువుకు గండి

సాలూరు, ఏప్రిల్ 3

శ్రీ పాకలపాటి సత్యనారాయణరాజు అను యాయులు 18 మంది మార్చి 31 న 18 గిరిజన గ్రామాలకు అనారమైన పారమ్మ కొండచెరువుకు గండిలోట్టి నీరు విడిచిపెట్టారు ఇందుపై పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్‌కు, రెవిన్యూ మంత్రికి, ప్రభుత్వ నాయకులు శ్రీ పిల్లలమర్రికి టెలిగ్రాము లిచ్చారు. శ్రీ వి. వి. రాజు శ్రీ ఎం. రామమోహనరావు గిరిజన నాయకులు వెంకటస్వామిగారు తహశీల్దారుదాదువద్ద పరిస్థితిని అంతా వివరించారు. వారు వెంటనే చర్య తీసుకొంటామన్నారు ఈ చెరువుకు గండి కొట్టటంవల్ల పరిసర రెండుమైళ్లలో నీరుదొరకక, గిరిజనులు,వారి పశువులు దానాహీనులవుతున్నాయి. స్థానికపోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుపై తప్పుడార్లను అనుకూలంగా వ్యవహరించుకున్నారు.

ఉపాధ్యాయ సభలో కాంగ్రెస్ నాయకుల కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం

విజయవాడ, ఏప్రిల్ 4

నిన్న, నేడు ఇక్కడ జరిగిన కృష్ణాజిల్లా ఉపాధ్యాయ గిల్డ్ 30 వ వార్షికోత్సవాన్ని కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదానికి, కాంగ్రెసు ప్రచారానికి వేదికగా గిల్డు ప్రస్తుత నాయకత్వం వినియోగించింది.

ఈ మహాసభకు కృష్ణాశిలా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. నిన్న జరిగిన ప్రారంభ సమావేశంలో గిల్డు అధ్యక్షుడు తదితర కార్యకర్తల ఎన్నికల విషయంలో తన శేమీ సమయం లేదంటూనే ఉపాధ్యాయుల సమస్యల కొరకు కృషి చేసే కార్యకర్తలను జాతీయ వ్యతిరేక శక్తులుగా పేర్కొన్నారు. తమ ప్రజాహిత జీవిత మంతటిలోనూ 'దేశభక్తి' లేనివారిని ఎన్నుకోవలసిన కోరారు. కొంత మంది ఉపాధ్యాయులు పాకశాలకు తిరిగి గిల్డు ఎన్నికలను గూర్చి చేసిన ప్రచారాన్ని జాతీయ వ్యతిరేక శక్తులను బలపరచవలసిందిగా చేసిన ప్రచారంగా పేర్కొన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షులుగా ఈ విధమైన ఉపన్యాసంద్వారా గిల్డు ఎన్నికలలో పలానావారిని ఎన్నుకోరాదని కోరటం. అధికార దుర్వినియోగంగా అనిపించబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఇటీవలి కాలంలో విద్యా సంస్థలు ఎక్కువగా నెలకొల్పబడుతున్నందుకు సంతోషిస్తూనే అవి దేశద్రోహులను తయారు చేస్తుంటే మూసివేయడం మంచిదన్నారు. ఉపాధ్యాయ లెన్నుకున్న కాసనమండలి సభ్యుడు దాదావు అందరూ కమ్యూనిస్టులు కాబటంవల్లనే ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రాతినిధ్యం తొలగించే ప్రతిపాదన వచ్చిందన్నారు.

తర్వాత కాంగ్రెసు కాసనసభ్యుడు శ్రీకాకాని వెంకటరత్నంగారు మాట్లాడుతూ గిల్డు నాయకత్వాన్ని ప్రస్తుతిందాడు

జిల్లాపరిషత్ చైర్మన్ గిల్డుఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కోరగా, శ్రీ వెంకటరత్నంగారు ఏకగ్రీవ ఎన్నిక అనేది సంప్రదాయం విచ్ఛిన్నం చేయడానికి, కమ్యూనిస్టుల ఎత్తుగడ అని నిర్వచించారు.

ఉపన్యాసకులు దానిని కమ్యూనిస్టు వ్యతిరేక వేదికగా, కాంగ్రెసు పార్టీ వేదికగానే వినియోగించుకున్నారు.

ఈ రోజు వుదయం మరొక కాంగ్రెసు కాసన సభ్యుడు శ్రీ జి. వి కొండయ్యగారి ఉపన్యాసంతో కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాద స్థాయికి చేరుకొంది. అయన తన ఉపన్యాసంలో ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణను నయితం ఖండనారు.

గిల్డు ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ పి. పూర్ణచంద్రరావుగారి నాయకత్వాన ఉపాధ్యాయుల సమస్యలకొరకు కృషిచేసే సంస్థగా పనిచేయనందున నిరసించిపోయింది. గిల్డు నాయకత్వ స్థానాన్ని అయన దుర్వినియోగచేశారు. ఉపాధ్యాయులు విరుత్సాహంలో పడిపోయారు. అంతకు పూర్వం సుమారు రెండు వేల వరకు వుండే గిల్డు సభ్యత్వం రెండు వందలకు పడిపోయింది. కాని ఈ మహా సభలో పాల్గొని తమ శ్రేయస్సు కొరకు కృషిచేసే నాయకత్వాన్ని నిర్మించు కోవచ్చునన్న ఆశ రావంతో మరల పెద్ద సంఖ్యలోచేరారు.

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎన్నికైన కాసన మండలి సభ్యుడు శ్రీ ఏ. శ్రీరామమూర్తిగారిని మహాసభకు ఆహ్వానించక పోవటంలో గిల్డు నాయకత్వం యొక్క పాక్షిక దృష్టిని ఉపాధ్యాయులు విరసిస్తున్నవి.

రెండు రోజుల మహాసభకు కాంగ్రెసు నాయకుల ఉపన్యాసాలతోనే పరిసమాప్తమయింది ఉపాధ్యాయుల సమస్యలను చర్చించటానికి వారికి వ్యవధేలేదు. ప్రతినిధులలో హెచ్చు మందికి ఈ ఉపన్యాసాల మీదగాక, తమ సమస్యలమీద ఏమైనా చర్చ జరగాలన్న కాంక్ష ఉన్నా ప్రయోజనం కూన్యం.

గిల్డు ఎన్నికల కోసమే పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు జిల్లా నలుమూలలనుండి ప్రతినిధులుగా పట్టుదలతో వచ్చి పాల్గొన్నారు.

(వి. వి.)

సింగపూర్‌లో శ్రీ సుబ్రహ్మణ్యం

సింగపూర్, ఏప్రిల్ 3

ఆస్ట్రేలియాకు వెళుతూ దారిలో సింగపూర్‌లో ఆగిన సందు భారత ఆహార మంత్రి సి సుబ్రహ్మణ్యానికి ఈ రోజు రాత్రి భారత కమిషనర్ ముస్తఫా కమైల్ కిద్వాయ్ సింగపూర్ మలేషియా - భారత కాంగ్రెస్ అధ్యక్షులు స్వాగత మిచ్చారు.

రేపు సింగపూర్ తాత్కాలిక ప్రధాన మంత్రితో సుబ్రహ్మణ్యం సంభాషిస్తాడు.

* * *

ఎమెన్ మాజీ దివ్యాధి ప్రధాని జబేరీ హత్యగావింపబడ్డాడు.

* * *

సాంగ్లీవద్ద భర్త ప్రేమికుల ఒక జంట ఆత్మహత్య గావించుకున్నది.

ఉ. వియత్నాంపై దాడుల విస్తరణకు అమెరికా నిర్ణయం

దక్షిణ వియత్నామ్‌కు అదనపు సేనలు

న్యూయార్క్, ఏప్రిల్ 3

ఉత్తర వియత్నాంను లొంగదీసే లక్ష్యంతో అమెరికా దక్షిణ వియత్నాంకు ఆర్థిక, సైనిక సహాయాన్ను మరింత పెంచాలని నిర్ణయించినట్లు నేడిక్కడ తెలుపబడింది

దక్షిణ వియత్నామ్‌లోని అమెరికా రాయబారి పీటర్ వాకింగ్ టన్‌లో గత వారంలోజరిగిన సమావేశములో దనలవర్యపరిపాలనంగానే యీ నిర్ణయం జరిగినట్లు కన్పిస్తున్నదని పి. టి. ఐ. విలేకరి రాస్తున్నారు

ఉత్తర వియత్నాంపై విమానదాడులను మరింత తీవ్రం చేయాలని గూడా అమెరికన్ అధికారులు నిర్ణయించారు.

కె

రేడియో

మంగళవారం, ఏప్రిల్ 6
శక 1887 ★ చైత్ర 16

విజయవాడ

345.1 మీ (340 కిలోసై.)

ఉదయం: 6-30 విశ్వావసు శుభోదయం- ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని- మి. రిలే; 6-55 సూక్తి ముక్తావళి. 7-00 తె. వా: 7-15 సంకీర్తన - భక్తిపాటలు; 7-30 గానమంజరి 7-45 వి.ఎస్ రామయ్యంగార్ 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె, 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు- ఇవి మనకు వద్దు- దంబాచారం- ప్రసంగం: 1-00 వి. రిలే; 1-30 వాద్యగోష్ఠి - విలయ విద్వాంసులు; 1-40 హిం వా. 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగం సంగీత్: 2-10 ఉ. వా: 2-20 మల్లికార్జున మన్సూర్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-0 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్ సంగీతం: 7-45 రేడియో వార్తావాహిని - హై రిలే 8-00 ఉభయ భాషలలో వరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-15 లలితసంగీతం. 8-30 విశ్వ విద్యాలయాలకు - హై. రిలే; 8-50 విరామ సంగీతం 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 అంగ్లమున; 9-25 విరామ సంగీతము; 9-30 నాటక సప్తాహం - మీరాబాయ్ సంగీత నాటిక. 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి. జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప
295.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 6-30 హై ఎ.వలె; 7-45 సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై.)
8-00 హై. ఎ.వలె, 9-00 ప్రసార సమాప్తి.
42 02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-10 కె విజయలక్ష్మి: 2-30 సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు; 7-30 జానపద గేయాలు 7-45 హై. ఎ. వలె 8-15 వికాసతరంగిణి- వ్రణాకరలో వైజ్ఞానిక పురోగతి; 8-30 హై ఎ వలె; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60 98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 ఇతి వణ్ణం; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 ప్రసార సమాప్తి

1-00 డి. పట్టమ్మాళ్; 1-30 అం. వా: 1-40 కీత మంజరి; 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా. 6-05 ప్రాంతీయ శెనిసిగళ్ 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, అంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ: 6-35 కల్పకం రామన్, 7-0 తె. వా: 7-15 వేణువు, క్లారినెట్- నిలయ విద్యాంసులు; 7-30 నాటక తమిళం: 7-45 వీణ - తి. రిలే; 8-50 ఈ రోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం; 9-0 అం. వా. 9-15 అంగ్లమున, 9-30 అంగ్ల ప్రసంగం: 9-40 స్పోటకము- దర్శ 10-00 సంగీతామృతం: 10-35 ప్రసార సమాప్తి- జన గణ మన.

మద్రాసు నగర కార్పొరేషన్ కుష్టువ్యాధి కల్గిన నిర్వాణాండ్లను నగరంనుండి తొలగిస్తున్నది.

బలిమెల కంట్రోల్ బోర్డు సమావేశానికి త్రిపాఠీ హాజరు

భువనేశ్వర్, ఏప్రిల్ 3

ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాలకు సంబంధించి యీనెల 14 వ తేదీ బలిమెలలో జరుగుతున్న బలిమెల కంట్రోల్‌బోర్డు సమావేశానికి ఒరిస్సా ముఖ్యమంత్రి పట్టాభి ప్రసాద్ హాజరవుతారని తెలుస్తున్నది

ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలోవున్న 9 గ్రామాలనుండి భూమిస్తు వసూలుచేసే విషయంపై యీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారితో శ్రీ త్రిపాఠీ చర్చిస్తారు

ఒరిస్సా రాష్ట్ర పీపిపార్టుదల శాఖ ఉపమంత్రి శ్రీ త్రిపాఠీవెంట వుంటారని. తిరిగి యీనెల 15 న భువనేశ్వర్ తిరిగి వెళ్ళిపోతారని తెలుస్తున్నది.

శాసనసభ్యుల జీతాల హెచ్చింపు

కాశ్మీర్ శాసనసభలో అనధికార బిల్లు

జమ్మూ, ఏప్రిల్ 3

శాసనసభ్యులకు జీతాలు అలవెన్సులు పెంచడానికి కాశ్మీరుశాసనసభ యీ రోజు ఒక అనధికార బిల్లు ఆమోదించింది. దీనివల్ల సభ్యులకు రు 300 నుండి రు 400 వరకు జీతాలు రు 15 నుండి రు 21 వరకు దినభత్యాలు పెరుగుతాయి.

ప్రభుత్వోద్యోగుల జీతాలు యెత్తివేయకపోగా శాసన సభ్యుల జీతాలు పెంచుతున్నందువల్ల యీ బిల్లును వ్యతిరేకిస్తామని జనసంఘ సభ్యులు ప్రేమనాథ్‌డోగ్రా తవరణ గుప్త అన్నారు.

శాసన మండలిలో ఆమోదించబడిన గ్రామ పంచాయితీబోర్డు సవరణకు బిల్లు కూడా శాసన సభ అనధికారంగా ఆమోదించింది.

విజయవాడలో సద్గురు సంగీత సభ త్యాగరాజ సంగీతోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 4

విజయవాడ సద్గురు సంగీత సభవారు నేటినుండి "త్యాగరాజ సంగీతోత్సవము"ను వారం రోజులపాటు జరుపుతున్నారు. ఈ ఉత్సవాలు హనుమాన్‌పేట ఆంధ్రరత్నరోడ్‌లోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు కాంపౌండులో వేసిన ప్రత్యేక వందిరిలో ఈ క్రింది తేదీల వారీగా జరుగుతాయి.

4 న శ్రీమతి ఎం. ఎల్. వసంత కుమారి అండ్ పార్టీ గాత్రం. 5 న శ్రీ శ్రీకాంతి గోవిందరాజన్ అండ్ పార్టీ గాత్రం: 6 న శ్రీ షేక్ చినమౌలా అండ్ పార్టీ. నాదస్వరం. 7 న లాల్‌గుడి జి. జయరామన్. వారి సోదరి శ్రీమతి లాల్‌గుడి శ్రీమతి (ఉభయుల వీణేలు) శ్రీ పాలమాట్ మణి అయ్యర్. వారి కుమారుడు రాజమణి (ఉభయుల మృదంగం]. 8 న త్యాగరాజ చరిత్రం. హరికథ, శ్రీ ముదుకుర్లు సదాశివశాస్త్రి. 9 న శ్రీ పురాణం పుడుపోత్తమశాస్త్రి గాత్రం. 10 న శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గాత్రం; 11 న రామ కథానం, కూచిపూడి నృత్య నాటిక, శ్రీ వేదాంతం సత్యనారాయణ, అన్ని కార్యక్రమాలు సాయంత్రం. 6-15 గంటలకు మొదలై. 9-15 కుముగుస్తాయి.

ప్రభుత్వరంగంలో పరిశ్రమలు

64 - 65 సాంవత్సరిక నివేదికలోని అంశాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2

ప్రస్తుత ప్రభుత్వ పరిశ్రమల రంగంలో 10 వరకాలు అమలు జరుపబడు తున్నాయని వానిలో ఒకటి విద్యుదుత్పత్తి యంత్రాలను తయారుచేసే పరిశ్రమ అని నేడు పరిశ్రమల సరవరా కేంద్రమంత్రిత్వశాఖ వెలువరించిన నివేదికలో పేర్కొనబడింది.

64-65 సంవత్సరానికి పరిశ్రమలమంత్రిత్వ శాఖ తమ నివేదికను నేడు వెల్లడించింది.

విదేశీ మారకద్రవ్యం కొరత ఉన్నప్పటికీ పారిశ్రామిక రంగం ఈ సంవత్సరం విస్తరింపబడిందని నివేదిక వెల్లడిస్తున్నది

పెక్కు పరిశ్రమలలో ఉత్పత్తి పెరిగిందని నివేదిక తెల్పుతున్నది.

అయితే ఉక్కు, అల్యూమినియమ్, రాగి, ఎరువులు, సిమెంటు తదితర పరిశ్రమలలో తృతీయ ప్రణాళికాంతానికి అనుకున్న లక్ష్యాలను సాధించటం సాధ్యం కాదని నివేదిక తెల్పింది.

పారిశ్రామిక పతకాలను అమలుజరపటంలో ప్రభుత్వం తీసుకున్న దర్యాప్తు ఈ నివేదికలో పొందుపరచబడ్డాయి. ఈ నివేదిక ప్రకారం 1964లో 738 పారిశ్రామిక లైసెన్సులు ఇవ్వబడ్డాయి. గత సంవత్సరం 301 పరిశ్రమలను విదేశీ సహకారంతో నెలకొల్పేందుకని ప్రభుత్వం అనుమతి ఇవ్వగా 64-65 సంవత్సరంలో 405 పరిశ్రమలకు విదేశ సంస్థల సహకారంతో నెలకొల్పేందుకు అనుమతిని ప్రభుత్వం ఇచ్చింది వివిధరంగాలలో ఇంజనీరింగ్ సలహా సంస్థలను నెలకొల్పేందుకు విదేశీసంస్థల దరఖాస్తులు పెట్టుకున్నాయి. వానిలో ఇప్పటికి. 21 దరఖాస్తులను ప్రభుత్వం ఆమోదించింది. ఆమోదింపబడిన వానిలో రసాయనిక నివిలీ నూనెక్షుద్ర తదితర ఇంజనీరింగ్ శాఖలు ఉన్నాయి.

"వియత్నామ్‌లో శాంతి సాధనమార్గం ఏమిటి?"

జెనీవాసభ రాజ్యాలకు బ్రిటన్ లేఖలు

లండన్, ఏప్రిల్ 2

యుద్ధాగ్నులతో సర్వనాశనమైపోతున్న వియత్నామ్ దేశంలో శాంతిని పునరుద్ధరించే మార్గాలను సూచించవలసిందిగా బ్రిటిష్ విదేశాంగమంత్రి మైకేల్ స్టూవర్ట్ జెనీవాసభ సహాధ్యక్షులు హోదాలో సోవియట్ యూనియన్, అమెరికా, ఫ్రాన్స్, చైనా, కాంబోడియా లావోస్, ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లకు, భారత, పోలెండ్, కెనడా దేశాలకు నేడు లేఖలు రాశారు.

ప్రస్తుతం వియత్నామ్‌లో అత్యంత ఆందోళన కరమైన అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి వున్నదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

రైల్వే మంత్రికి ఆంధ్ర పండ్ల వర్తకుల సంస్థ మెమొరాండం

రాజమండ్రి, ఏప్రిల్ 3

ప్రస్తుతం వున్న పార్సిల్ రేట్లను పెంచవద్దని ఆంధ్రప్రదేశ్ పండ్ల వ్యాపారుల సంస్థ కేంద్ర రైల్వేమంత్రికి ఒక మెమొరాండం సమర్పించింది. రైల్వేమంత్రి యిటీవల రైల్వే పార్సిల్‌మీద రేట్లు పెంచడానికి నిర్ణయించారు.

మాతవంగా రేట్లు పెంచినందువల్ల మధ్య ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు మామిడిపండ్లు మొదలైనవాటిని ఎగుమతిచేసే వారు బాలా బాధపడగలరనిగూడా ఆ మెమొరాండంలో తెలియజేయబడింది.

సిక్కిం కొత్తరాజు సు భారత నాయకుల శుభాకాంక్షలు

పట్టాభిషేకం సందర్భంలో

న్యూఢిల్లీ ఏప్రిల్ 3

రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ. సిక్కిం మహారాజా పట్టాభిషేక సందర్భంగా తమ శుభాకాంక్షలను తెలియపరుస్తూ ఒక సందేశం పంపారు ఆయన కంటి వైద్యంకోసం లండన్ హాస్పిటల్‌లో ఉన్న విషయం పాఠకులకు విదితమే.

ఈ సందర్భంలో తాను రాలేకపోతున్నానని, ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీమతి లక్ష్మీ మీనన్ పట్టాభిషేక ఉత్సవాలలో పాల్గొనుటకు వస్తున్నారని తెలియజేశారు

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విదేశవ్యవహారాలమంత్రి శ్రీస్వరణసింగ్‌కూడా సిక్కిం మహారాజా పట్టాభిషేక మహోత్సవ సమయంలో తమ సందేశాలు పంపారు

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తన శుభాకాంక్షలు రాజీవ్‌తోకూడ పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని సిక్కించేరారు ఈఉత్సవాలలోపాల్గొనుటకు వివిధ దేశాల రాయబార వర్గ ప్రతినిధులు హాజరయ్యారు.

భారత ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీమతి లక్ష్మీ మీనన్, మహారాజాకు విలువైన కానుకలు తీసుకు వెళ్లారు

న్యాయవాదులపట్లకడప జిల్లా అడిషనల్ జడ్జి అమర్యాదకర వైఖరి

కడప, మార్చి 30

కడప బార్ అసోసియేషన్ సమావేశం ఈ నెల 27 వ తేదీన జరిగింది. కడప జిల్లా సెషన్సు జడ్జి శ్రీ యం. యస్ నారాయణ దాస్యులుగారు న్యాయవాదులపట్ల తగు మర్యాదతో వ్యవహరించటం లేదని సమావేశం తీర్మానించింది. ఈ విషయంలో తగిన దర్యాప్తు కొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు. (వి. వి.)

నేపాల్‌లో చైనా యీ కి వీడ్కోలు

బాట్మండూ, ఏప్రిల్ 3

చైనా విదేశాంగమంత్రి చెన్ యీ, నేపాల్‌లో తమ అయిదు రోజుల పర్యటనను ముగించుకుని పెకింగువెడుతూ ఈ రోజు ఉదయం ఢాకా చేరుకున్నారు.

నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ కీర్తినిధి విస్తా ప్రభుత్వ అధికారులు, చైనా జాతీయులు విమానాశ్రయంలో మార్షల్ చెన్ యీకి వీడ్కోలు యిచ్చారు.

లండన్‌లో రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి

లండన్ ఏప్రిల్ 3

ఎడమకంటిమీద అపరేషన్ అనంతరం రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ రోజు లండన్ ఆస్పత్రిని విడచివచ్చారు.

రాష్ట్రపతి బాగా కోలుకున్నారనీ, ఆయన నరిస్థితి శీఘ్రగతిని మెరుగవుతున్నదనీ ఇండియా హౌస్ వ్యవహర్త ఒకరు చెప్పారు.

రాష్ట్రపతి మార్చి 20 న ఆస్పత్రిలో చేరారు. చేరిన రెండు రోజులకు ఆయనకు సర్ స్టెన్లీ డ్యూక్ అపరేషన్ చేశారు.

రాష్ట్రపతి ఇప్పుడు లండన్‌లోని ఒక హోటలులో వున్నారు.

సభలు-సమావేశాలు

నర్సిమ గోదావరిజిల్లా మునిసిపల్ అండ్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం ఏప్రిల్ 6 వ తేదీ మంగళవారం వుదయం 8½ గంటలకు పాలకొల్లులోవర్కర్సు కాలనీ బ్రాంచి ఆఫీసులో జరుగుతుంది.

రైల్వేశాఖలో దుబారా; కార్మిక శాసనాల పట్ల అధికారుల నిర్లక్ష్యం

రైల్వే బడ్జెట్‌పై శ్రీ పి. కె. కుమారన్ విమర్శ

గత సంవత్సరంపు ఆదాయం లక్ష్యంకంటే రు 8 కోట్లు తరుగుచూపుతూ మంత్రి రైల్వే బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. గూడ్సురవాణా 25 కోట్ల మేరకు తగ్గింది అయితే ప్రయాణీకుల ద్వారా రాబడి 16 కోట్ల మేరకు పెరిగి ఆలోటును భర్తీచేసింది అయితే ట్రాఫిక్ తగ్గుదలకు కారణం దిమాండులేక పోవడం అని మంత్రి చెప్పడం విచిత్రంగా వుంది.

రైల్వే వినిమయదారులకు తమశాఖపట్ల పూర్తి నమ్మకం వుందని మంత్రి చెబుతున్నారు. అందుకనే దిమాండుతగ్గిపోయిందేమో ననేది బోధపడకుండా వుంది. పారిశ్రామిక ఉత్పత్తికొంతతగ్గినందువల్లనే వాగెన్లదిమాండు తగ్గివుండవచ్చు అయితే ఆదొక్కటే ట్రాఫిక్ తగ్గుదలకు కారణంకాదు రైల్వేలకు రోడ్డు రవాణా పోటీ వచ్చింది. వినిమయదారులు తమ పరుకులను సురక్షితంగానూ,త్వరగానూ లారీల ద్వారానేరవాణాచేయడం మేలని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని గుర్తించే మంత్రిగారుపారిశ్రామిక పరుకుల రవాణా చార్జీని పెంచడానికి పూనుకోలేదు అంటే తప్పు రైల్వేశాఖ సామర్థ్యం గురించి అత్యంతప్రతికూల పరిస్థితి ఏర్పడిందనడం సరికాదు

వర్క్‌షాపుల్లో ప్రోత్సాహక పథకాలను అమలు జరుపుతున్నారు. పొదుపు పద్ధతులను అమలు జరుపుతున్నారు. ఇది మంచిదే.

వాగెన్ల వాడుకకూడా యీ సంవత్సరం 36 శాతం పెరిగింది. తద్వారాకూడా ఆదాయం పెరిగింది.

మందులవంటి సరుకులను బొంబాయినుండియే విశాఖపట్టణం వంటి స్థలానికో చేర్చేసరికి రైల్వరవాణాలో మందుల సీసాలు ఎగిరిపోతున్నవి. హెచ్చుచార్జీలు, ఈ నష్టం పెరుగవదిలించదిలనేటందుకు వినిమయదారులు లారీలనువాడుతుంటున్నారు. అందుకనేమంత్రి తమ శాఖపరిపాలనలోని లొసుగులను సమర్థ పెడ్తూ సూపర్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు ఇంజన్లను ప్రవేశ పెడ్తామంటున్నారు.

దుబారా

రైల్వేశాఖ పెద్దే ఖర్చులో దాలా దుబారా వుంటున్నది పరిపాలనాయంత్రం తల బరువుగా తయారయింది. పని పాటా లేకుండా తిరిగే ప్రతమశ్రేణి వుద్యోగుల సంఖ్య దాలా పెరిగింది.

దక్షిణాది రైల్వేలకు అవసరమైన బొగ్గును బెంగాల్, బీహార్, గనులనుండి ఓడల్లో రవాణా చేస్తున్నారు. సింగరేణి గనుల్లో వుత్పత్తిఅయ్యే బొగ్గును గనుక దక్షిణరైల్వేకు వాడితే సుమారు రు 4 కోట్ల 65 లక్షల ఖర్చు తగ్గుతుంది దక్షిణాది రైల్వేకు వస్తున్న నష్టం గూడా యించుమించుగా ఖర్చు మొత్తం ఆ నష్టాన్ని పూడ్చడానికి పై పద్ధతిని అమలు జరిపే బదులు దక్షిణాది రైల్వేలను బెంగాల్, బీహార్ గనుల బొగ్గును మాత్రమే వాడాలని ఎందుకు నట్టుబడుతున్నారో బోధపడకుండా వుంది. పూర్వం. మెయిల్. ఎక్స్‌ప్రెస్ ఇంజన్లకు మేలిరకం బొగ్గును మాత్రమే వాడేవారు. ఇప్పుడు ఆ పద్ధతి కూడా లేదు, అందుకని ఆ ప్రాంతం రైల్వేలకు సింగరేణి బొగ్గునే ఎందుకు వాడరాదో బోధపడదు.

కల్యాణ్‌వద్ద బోలా విద్యుత్కేంద్రంవుంది. అందులోనూ బీహార్, బెంగాల్ రాష్ట్రాల బొగ్గును మాత్రమే వాడుతున్నారు బోలా విద్యుత్కేంద్ర ప్రభుత్వ పరిశ్రమ అయినా దానిలో దూరరాష్ట్రాలనుంచి తెప్పించే ప్రయాటేట గనుల బొగ్గుతప్ప మరొకటివాడరు ఈ కేంద్రానికి సింగరేణి గనుల్లో లభించే స్టాక్‌కోల్ వాడవచ్చు టన్నుకు మూడు రూపాయల చొప్పున అయ్యకలిపి వస్తుంది. బోలా విద్యుత్కేంద్రానికి పాలీనా 10-15 లక్షల దబ్బు మిగులుతుంది.

సిగ్నల్ పరికరాలు

సిగ్నల్ పరికరాలను బోలెడు దబ్బుపెట్టి విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాం ఫాటి వి తయారుచేసే ఒక కర్మాగారం సికింద్రాబాద్‌లో యేర్పాటు చేయాలని నిర్ణయించబడింది. అయినా ఆ నిర్ణయం అమలు జరిగే నూడన యేమీ కానరాదు,

ఒలవక్కోట్‌లో క్రియో హూటింగ్ మిల్లు వుంది. ఆ పరిసరాల్లోనే కలప సమృద్ధిగా లభిస్తూ వుంది. అక్కడ ఒక రంపపుమిల్లును యేర్పాటుచేస్తే ఒలవక్కోట్‌లో రైల్వేలకు అవసరమయ్యే స్లీపర్లను తయారు చేయవచ్చు వాటిని దేశ మంతటికీ సరవరా చేయవచ్చు.

బర్తులను తగ్గించేటందుకు, పొదుపు సాధించేటందుకు ఇలాంటి పద్ధతులనుచేపట్టాలి.

ట్రాఫిక్ తగ్గుదల

తాత్కాలికంగా యేర్పడిన ట్రాఫిక్ తగ్గుదలను చూచి రైల్వేల సామర్థ్యం పెరిగిందనీ హెచ్చు దిమాండును తట్టుకోగల మనీ అందనా వేయరాదు. ఈ సంవత్సరం తిరిగి సారిశ్రామికోత్పత్తి పెరిగే సూచనలున్నవి అప్పుడు యిబ్బందుల నెదుర్కోవలసి వస్తుంది. దాలా సెక్షన్లలో రద్దీ జాస్తీగావుంది ఆ ప్రాంతపు రవాణా అవసరాలను తీర్చలేక పోవడం జరుగుతూవుంది

విజయవాడ - గూడూరు

విజయవాడగూడూరుసెక్షన్‌లో డిజిల్ రైళ్ళు ప్రవేశ పెట్టే ప్రతిపాదనవున్నట్లు తెలుస్తున్నది అది మాత్రమే సరిపోదు ఆ సెక్షన్‌లో ఎలక్ట్రిసిటీ సహాయంతో నడిచే రైళ్లను ప్రవేశపెట్టాలి సెంట్రల్ రైల్వే నుండి దక్షిణాది రైల్వేకు వాగెన్ల కెటాయింపు పెరిగింది కృష్ణా గోదావరి జిల్లాల ధాన్యం రవాణా సమస్య వుంది. వీటన్నింటి పరిశీలనా విజయవాడ స్టేషన్‌లో రద్దీ పెరిగింది ఈ సమస్యను పరిష్కరించాలంటే విద్యుదుత్పత్తి రైళ్లను ప్రవేశ పెట్టవలసి వుంటుంది

రవాణా చార్జీల హెచ్చింపు

ఈ విధమైన మార్పులు తెచ్చి పొదుపు చేసే బదులు మంత్రి పరుకు రవాణా చార్జీలు పెంచుతున్నారు. ఇందువల్ల ఎగుమతులపైనా, పారిశ్రామికాభివృద్ధి పైనా ప్రభావంపడుతుంది. ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది.

ప్రయాణీకుల చార్జీలు

ప్రయాణీకుల చార్జీలు పెంచడం బొత్తిగా సబబుగా లేదు. రైళ్ళు సకాలంలో నడవడం లేదు మూడవతరగతి ప్రయాణీకుల పెట్టెలు కంపుగొడ్తున్నవి వ్యవస్థ దొరకడంలేదు, మరుగుదొడ్లను శుభ్రపరిచే దిక్కు లేదు దూర ప్రయాణాలుచేసే బండ్లల్లోనైతం రద్దీ విపరీతం వుంటున్నది

స్వల్ప దూరపు ప్రయాణాలపై నడి శాతం చార్జీ పెంచాడు ఇది ప్రజలపై దాలా పెద్దభారం ప్రయాణ చార్జీలను విదేశాలతో పోల్చిచూపడం సబబుకాదు అంతేకాదు, చార్జీలను పెంచినందువల్ల ప్రయాణీకుల సంఖ్య తగుమేరం పడ్తుంది గూడా

హైద్రాబాద్ ఢిల్లీ మధ్య సరవరి బండి లేదు, భాజీపేట మీదుగా ప్రయాణంలో బాధ చెప్ప వలసికాదు. రైల్వేబోర్డు సభ్యులెవరైన ఒక్క రాత్రి భాజీపేట స్టేషన్‌లో గడిపితే వారికి ఆ బాధ తెలిసివస్తుంది. హైద్రాబాద్‌కు సరవరి ప్యాసింజర్ అవసరం.

రామేశ్వరం ఉదంతం

రామేశ్వరం వంతెన కూలి 300 మంది ప్రయాణీకులు మృతిచెందారు.

ఇటీవలనే భద్రతకోసం కొన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లు పక్రమంగా అమలు జరగడంలేదు. డివిజన్ అపరేటింగ్ సూపరింటెండెంటు, సేఫ్టీఅఫీసర్‌కు విధుల నిర్వహణలో పొరపాటు వచ్చింది. ఇలాంటి ఒక వుదంతమే నాకు వాల్టేర్‌లోనూ తటస్థపడింది.

సేఫ్టీ అర్గనైజేషన్‌ను స్వతంత్రంగా వ్యవహరించ నివ్వాలి,

పని గంటల నిబంధనలు సరిగా పాటించబడటంలేదు మద్రాసుకు యినుపఖనిజం కొనిపోతున్న ఒక డిజిల్ ఇంజిన్‌కు యీ మధ్యనే ప్రమాదంకొద్దిలోతప్పింది డ్రైవర్ మ డిస్‌మిస్ చేశారు. 12 గంటల డ్యూటీ తరవాత విశ్రాంతి కావాలని అడగలేదు ఎందుకని అతణ్ణి సంజాయిషీ అడిగారు. ప్రమాదం జరిగినతరువాత డాక్టర్ వద్దకు వెళ్ళలేదని మరో ఆరోపణ చేశారు. అప్పటికి అతడ్రైవరు 30 గంటలవేపు డ్యూటీ చేసివున్నాడు.

అతని పై వారంతా యింట్లకువెళ్లి విశ్రాంతి తీసుకొనివచ్చారు నలుగురు వచర్ కండక్టర్లు మారినా డ్రైవరు డ్యూటీలోనే వుండిపోయాడు అతన్ని విశ్రాంతి ఎందుకు తీసుకోవని అడిగినవారే లేకపోయారు పై అధికారులు అతన్ని డాక్టరువద్దకు పంపనేలేదు, పై వుద్యోగులు దట్టాలను ఉల్లంఘించడం తమహక్కుగా భావిస్తున్నారు. పని గంటల నిబంధన, పారిశ్రామిక వివాదాల దట్టం. వేతనాల ఐట్వాదా దట్టం వేటినీ వారు పాటించడం లేదు.

విజిలెన్సు డిపార్టుమెంటునుగూడాస్వతంత్ర వ్యవస్థగా మార్చు చేయాలి. అందులో అనేక తకతకవకలు జరుగుతున్నవి. బొగ్గు గల్లంతు అవుతున్నది. ఇలాంటి సందర్భాలలో యేమి దర్యాప్తు తీసుకోవడంలేదు రైల్వే సర్వీస్ కమిషన్‌లోనూ అనేక అక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

క్యాజువల్ లేబర్

6 మాసాలు పనిచేసిన క్యాజువల్ కార్మికులను కనీసం పెంపరరీ పనివాడుగానైనా గుర్తించాలనే రూల్‌వుంది. ఆ నిబంధన పాటించబడటం లేదు. వారికిస్తున్న జీతాలు అతిస్వల్పం

స్టేషన్‌మాష్టర్లకు కొన్ని పొదుపర్యాలు కల్పించారు. అవి అన్నివోట్లా అమలు జరగడంలేదు. పాయింట్స్‌మెన్లకు పెంచిన జీతాలను సదరన్ రైల్వేలో అమలు జరపడం లేదు.

హసనపర్తిగ్రామంలో దెబ్బలాట

1 మరణం 17 గాయాలు

వరంగల్, ఏప్రిల్ 3

వరంగల్‌జిల్లా హసనపర్తి గ్రామంలో గత రాత్రి రెండు పక్షాలవారి మధ్య జరిగిన దెబ్బలాటలో ఒకరు చనిపోయారు. 17 మందికి గాయాలు తగిలాయి. ఈ విషయం అధికార పూర్వకంగా తెలియజేయబడింది.

దాలా కాలం నుండి ఉభయ వర్గాల మధ్య తగాదాలున్నందువల్ల యీ కొట్లాటలుజరిగాయనీ గాయపడిన వారిని ప్రభుత్వ హాస్పటల్‌లో చేర్పించారు

కార్యకర్తల సమావేశంపై ఉత్తర ప్రత్యుత్తరాలు

తూర్పు పాకిస్తాన్‌నుండి అందలేదని ప్రకటన

కలకత్తా ఏప్రిల్ 3

పశ్చిమ బెంగాల్ తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శుల సమావేశం యీనెల 9 న ఢాకాలో జరగాలన్న ప్రతిపాదన విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి తమకెటి మాచారం కంపలేదని తూర్పుబెంగాల్ ముఖ్యప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

ఉభయ దేశాలకు సంబంధించిన ప్రయాణ సౌకర్యాలను గురించి యీ సమావేశం చర్చించవలసివుందని గూడా ఆయన తెలియచేశారు.

భారత ప్రాంతాల్ని పంచుకొన్న చైనా-పాకిస్తాన్‌ల చర్య

కాశ్మీర్ శాసనసభలో సాదిక్ ఖండన

జమ్మూ, ఏప్రిల్ 3

చైనా, పాకిస్తాన్ మధ్య సరిహద్దు సంబంధంలేదనీ, ఆ రెండు దేశాలూ సరిహద్దులను నిర్ధారణచేసుకుంటూ చేసుకొన్న సంధి దట్టని నిరుద్ధమనీ కాశ్మీర్ ప్రధాన మంత్రి శ్రీ జి ఎం సాదిక్ అన్నారు.

శాసనసభలో శ్రీ సాదిక్ ప్రకటనచేస్తూ ఇలా అన్నారు.

"ఆరెండు దేశాలూ పంచుకొన్న ప్రదేశం భారతదేశానిది. వారికి దానిమీద ఎట్టి అధికారమూలేదు"

అబ్దుల్లా సాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని గురించి మాట్లాడుతూ మక్కా వెళ్ళడానికి లండన్ వెళ్ళడానికి మాత్రమే షేక్ అబ్దుల్లాకు పాస్‌పోర్టు ఇవ్వబడిం దన్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఆయన దుర్వినియోగ పరచుకొన్నారనీ. తన దేశానికి నష్టకర మయిన విధంగా దుష్ప్రచారానికి పూనుకొన్నారనీ అన్నారు

షేక్ అబ్దుల్లా భారత పౌరుడుగా వి దేశాలకు వెళ్ళేడు. ఈ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడేటందుకు ఆయనకు నైతికంగానూ దట్టరీత్యానూ కూడా హక్కు లేదు"

షేక్ అబ్దుల్లాకు పాస్‌పోర్టు ఇవ్వడం సరియైనదేనని అంటూ ఇల్లా అన్నారు:

అలాగ ఇవ్వడం మనకెంతో వుపయోగం అయింది. ఆయన స్వభావస్థితి నలుగురికీ తెలిసింది ఆయన మనిషికోమాట అడతాడని అందరికీ తెలిసి పోయింది ఇంతకుపూర్వం ఆయన ఏమన్నాడో, ఇప్పుడే మంటున్నాడో ప్రపంచానికి అర్థం అయింది షేక్ అబ్దుల్లాకు పాస్‌పోర్టు ఇవ్వడంవలన భారతదేశపు ప్రతిష్ఠ పెరిగింది"

షేక్ అబ్దుల్లా చైనా ప్రధాని చౌఎన్‌లైతో కలుసుకోవడం దేశానికి నష్టకరమనీ, ఆ సమస్య ఇంతకుపూర్వమే పార్లమెంటులోవచ్చి సోమరాంనాడు దానిపై ఒక ప్రకటన చేయబడుతుందనీ అన్నారు

వారు ఏ నిర్ణయం తీసుకున్నా మన శాసనసభ దానిని బలపరుస్తుంది అన్నారు.

రాజంపేటలో దారుణమైన ప్రమాదం

నిద్రపోతున్న తండ్రీకొడుకులను పొట్టబెట్టున్న లారీ

హైద్రాబాద్, ఏప్రిల్ 3

కడపజిల్లా రాజం పేటలో బుధంవారం నాడు రాత్రి నిద్రించుతున్న తండ్రి, కొడుకుల మీదుగా లారీ పోయినందుకు మరణించారని ఈ రోజు ఇక్కడికి చేరిన అధికార సమాచారం తెలుపుతున్నది.

నిద్రించుతున్న మరో ఏడుగురికి గాయాలు తగిలినట్లు కూడా తెలుస్తున్నది.

మందమర్రి స్టేషన్‌లో బుకింగ్ సౌకర్యం

కొత్తగూడెం, ఏప్రిల్ 4

మందమర్రి రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు